ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను
విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## నవాబులు, నిజాంలపై ఈగ కూడా వాలనీయరు.



సోమవారం 29 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 39 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# మాడుపలిగేలా ఎండలు..

## అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 45.4 డిగ్రీలు..!

తెలంగాణవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. మధ్యాహ్ననికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. ఎండలతో జనం జంకుతున్నారు. మరో వైపు రాగల ఐదురోజుల్లోనూ వేడి, తేమ వాతావరణ పరిస్థితులు ఉంటాయని.. అదే సమయంలో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి. ఆదివారం నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.

ఆ తర్వాత అశ్వాపురం (కొత్తగూడెం) 45.3, మంగపేట (ములుగు) 45.3, తిమ్మాపూర్ (నల్గొండ) 45.2, కొత్తపల్లి గోరి (భూపాలపల్లి) 45.2, ధర్మవరం (ములుగు) 45.2, ఇబ్రహీంపేట (నల్గొండ) 45.1, అలుబాక-జెడ్ (ములుగు) 45.1, పాన్గల్ (వనపర్తి) 45.1, మాటూర్ (నల్గొండ) 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ విభాగం వివరించింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాలలో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.





## ఈ సారి కేంద్రంలో వచ్చేది హంగే..

### 15 సీట్లు వస్తే బీఆర్ఎస్‌దే కీలకపాత్ర : కేసీఆర్



**వరంగల్, ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)**
బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో హంగ్ రాబోతుందని.. అందులో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించబోతుందని కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్, హన్మకొండలో ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. 'ఈ రోజు ప్రచారం దంబాచారం. నరేంద్ర మోదీకి కూడా 200 సీట్లు దాటే పరిస్థితి లేదు. రోజూ పేపర్లలో వార్తలు వస్తున్నయ్. ఈ మోఖాలో ఇవాళా.. తెలంగాణలో పార్లమెంట్ సీట్లన్నీ మనమే గెలిస్తే పేగులు తెగేదాకా కొట్లాడే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ పార్టీ. 14-15 ఎంపీలతో మనంపోతే.. కేంద్రంలోని హంగ్ పార్లమెంట్ వస్తే కీలకమైన పాత్ర పోషించే అవకాశం తెలంగాణకు ఈ రోజు ఉంది. మన గోదావరి కాపాడుకోవాలన్నా.. కృష్ణా నది కాపాడుకోవాలన్నా.. తెలంగాణకు రావాల్సిన నిధులు రాబట్టుకోవాలన్నా.. మన ప్రాజెక్టులకు జాతీయ హోదా రావాలన్నా.. నిరుద్యోగ సమస్య తీరాలన్నా.. మన బతుకులు బాగుపడాలన్నా.. ఖచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలి. అదే క్షేమం' అన్నారు.

## రూ.600 కోట్ల డ్రగ్స్ స్వాధీనం

### పాక్ భారీ కుట్ర భగ్నం

న్యూఢిల్లీ: నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కీలక ఆపరేషన్ నిర్వహించి దేశంలోకి అక్రమంగా మాదక ద్రవ్యాలు సరఫరా చేయాలనుకున్న పాకిస్థాన్ భారీ కుట్రను ఛేదించింది. గుజరాత్ తీరంలో 86 కిలోల డ్రగ్స్‌ను గుజరాత్ తీరప్రాంతంలో అధికారులు ఆదివారంనాడు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు పాల్పడిన 14 మంది పాకిస్థానీయులను అధికారులు అరెస్టు చేశారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.600 కోట్లు వరకూ ఉంటుందని అధికారులు వెల్లడించారుగుజరాత్ యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఇండియన్ కోస్ట్ గార్డ్ వెల్లడించింది. ఇంటెలిజెన్స్ సమాచారంతో ఓవర్‌నైట్ ఆపరేషన్ జరిపినట్టు తెలిపింది. అనుమానాస్పద బోట్‌ను కనిపెట్టేందుకు ఐసీజీ షిప్ రాజస్థాన్‌ను ఉపయోగించినట్టు తెలిపింది. కాగా, అరెస్టు చేసిన 14 మంది పాకిస్థానీయులను తదుపరి విచారణ కోసం పోర్‌బందర్ తీసుకువచ్చారు




## బీజేపీ-బీజేడీలది 'వైవాహిక బంధం'

### రాహుల్‌గాంధీ విసుర్లు



## మనలో మనకే పడకే ఓడిపోయాం

మనలో మనకే ఓర్వలేని తనం ఎక్కువైందని.. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో మనల్ని మనమే ఓడించుకున్నామని అన్నారు బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ . ఒకరికి పెత్తనం ఇస్తే మరొకరికి కోపం వస్తుందని.. ఈ ఓర్వలేనితనం వల్లే పార్టీలో సమన్వయలోపం జరిగిందని అంగీకరించారు..అయితే ఈ లోక్ సభ ఎన్నికల్లో అలా జరగకుండా అప్రమత్తం అయ్యామని తెలిపారు.వేములవాడలో నేడు జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ బూత్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, . 400 సీట్లు వస్తే



## బీఆర్ఎస్, కాంగ్రెస్ బొమ్మ బొరుసు లాంటోళ్ళు



## బిజెపి ముసుగులో ఆర్ఎస్ఎస్

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా- శిశు సంక్షేమ శాఖా మంత్రి.



# బీజేపీ-బీజేడీలది 'వైవాహిక బంధం'

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఢిల్లీ నుంచి కొద్దిమంది బిలియనీర్ల కోసం పనిచేస్తోందని, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రాష్ట్రంలోని కొందరు ఎంపిక చేసిన వ్యక్తుల కోసం పనిచేస్తుంటారని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. బీజేపీ-బీజేడీల మధ్య "వైవాహిక బంధం" ఉందని కూడా ఆయన ఆరోపించారు.

కటక్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఢిల్లీ నుంచి కొద్దిమంది బిలియనీర్ల కోసం పనిచేస్తోందని, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రాష్ట్రంలోని కొందరు ఎంపిక చేసిన వ్యక్తుల కోసం పనిచేస్తుంటారని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. బీజేపీ-బీజేడీల మధ్య "వైవాహిక బంధం" ఉందని కూడా ఆయన ఆరోపించారు. రెండు పార్టీల మధ్య సన్నిహిత సహకారం ఉందన్నారు. కటక్‌లోని సలేపూర్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.
బీజేపీ, బీజేడీలు ఎన్నికల సమరంలో ఒకరిపై ఒకరు పోటీ చేస్తుంటారని, నిజానికి రెండు పార్టీలు కలిసి పనిచేస్తుంటాయని రాహుల్ తెలిపారు. "ఇక్కడ, బీజేపీ, బీజేడీ పెళ్లి చేసుకున్నాయి. పరస్పర సహకారం ఉంది" అని అన్నారు. నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రి అయినప్పటికీ, ఒడిశాలోని బీజేడీ ప్రభుత్వాన్ని నడుపుతున్నది ఆయన సహచరుడు వీకే పాండియన్ అని చెప్పారు. పాండియన్, అమిత్‌షా, నరేంద్ర మోదీ, నవీన్ పట్నాయక్‌లు ప్రజల సంపదను లూటీ చేస్తున్నరని ఆరోపించారు.

"మైనింగ్ కుంభకోణం ద్వారా రూ.9 లక్షల కోట్లు లూటీ చేశారు. భూ ఆక్రమణలతో రూ.20,000 కోట్లు లూటీ అయ్యాయి. ప్లాంటేషన్ స్కామ్ విలువ రూ.15,000 కోట్లు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటు ఒడిశాలో, అటు కేంద్రంలో అధికారంలోకి రాగానే ప్రజల సొమ్ము ప్రజలకే ఇస్తాం" అని రాహుల్ అన్నారు. పేద కుటుంబాలను, కుటుంబానికి ఒక్కో మహిళను ఎంపిక చేసి ఆ మహిళ అకౌంట్‌లో ఏటా లక్ష రూపాయలు.. అంటే నెలకు రూ.8.500 చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చారు.

%వాశీని ౫ఖఎష్ట్ఖు జుశ్రీవఖ్రీఅశీఅం% 2024: నవాబులు, నిజాంలపై ఈగ కూడా వాలనీయరు.. రాహుల్‌పై మోదీ విసుర్లు

ఒడిశాకు వరాలు..

ఒడిశాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, మహిళలకు రూ.2,000, నిరుద్యోగ యువతకు రూ.3,000, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, రూ.500కే ఎల్పీజీ సిలెండర్ ఇస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. అంకుల్ జీ (మోదీ) 22 మంది బిలియనీర్ల కోసం పనిచేస్తే, తాము కోట్లాది మంది లక్షాధికారులను తయారు చేస్తాయని చెప్పారు. ఒడిశాలో నాలుగు దశల్లో అసెంబ్లీ ఎన్నికలతో పాటు, లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో 21 లోక్‌సభ స్థానాలు, 147 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.

## నవాబులు, నిజాంలపై ఈగ కూడా వాలనీయరు.

కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు (రాహుల్) దేశాన్నేలిన రాజులు, మహారాజులను అగౌరపరుస్తూ, నవాబులు, నిజాంలు, బాద్‌షాలపై అకృత్యాలపై మాత్రం నోరు మెదపరని విమర్శించారు.

%వాశీని ౫ఖఎష్ట్ఖు జుశ్రీవఖ్రీఅశీఅం% 2024: నవాబులు, నిజాంలపై ఈగ కూడా వాలనీయరు.. రాహుల్‌పై మోదీ విసుర్లు
బెళగవి: కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ (%=ఖష్ట్రబశ్రీ +ఖఅస్త్రఱ%)పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (%చీఖతీవఅతీఖ వీశీసఱ%) మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు (రాహుల్) దేశాన్నేలిన రాజులు, మహారాజులను అగౌరపరుస్తూ, నవాబులు, నిజాంలు, బాద్‌షాలపై అకృత్యాలపై మాత్రం నోరు మెదపరని విమర్శించారు. అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన ఔరంగజేబ్‌ను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ విమర్శించిన పాపన పోలేదని అన్నారు.
కర్ణాటకలోని బెళగవిలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, ఇండియానేలిన రాజులు అకృత్యాలు చేసి పేద ప్రజల ఆస్తులు కొల్లగొట్టారని కాంగ్రెస్ షెహజాదా (రాహుల్) చెబుతుంటారని, సుపరిపాలన, దేశభక్తికి ప్రతీకలైన ఛత్రపతి శివాజీ మహరాజ్, రాణి చిన్నమ్మ వంటి గొప్ప యోధులను విమర్శిస్తుంటారని అన్నారు. మనమంతా గర్వించే మైసూరు రాజకుటుంబం సేవలు షెహజాదాకు తెలియవా? అని ప్రధాని ప్రశ్నించారు.

రిజర్వేషన్లపై ఆర్ఎస్ఎస్ చీఫ్ సంచలన వ్యాఖ్యలు..

రాహుల్ గాంధీ ఇటీవల కర్ణాటకలో జరిగిన ర్యాలీలో ప్రజల భూములను రాజులు, పాలకులు లాక్కున్నారని, దేశానికి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాన్ని తీసుకువచ్చి రాజ్యాంగాన్ని అమలు చేసిన కాంగ్రెస్ పార్టీనే వీటిని అడ్డుకుందని చెప్పారు. ఆయన వ్యాఖ్యలపై మోదీ బెళగవి ప్రసంగంలో తూర్పారబడుతూ, కేవలం ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసం కాంగ్రెస్ షెహజాదా ఈ వ్యాఖ్యలు చేస్తున్నరని అన్నారు. వేలాది హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసిన ఔరంగజేబ్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాదని ఎద్దేవా చేశారు. మన పర్యాటక స్థలాలను ధ్వంసం చేసి, సంపదను దోచుకుని, ప్రజలను, గోవులను చంపిన వారిపై గొంతు పెగలదని అన్నారు. బనారస్ హిందూ యూనివర్శిటీకి ఏర్పాటు చేసేందుకు బెనారస్ రాజు సాయం చేశారని, బీఆర్ అంబేడ్కర్‌లోని ప్రతిభను బరోడా మహారాజు గుర్తించారని ప్రదాని వివరించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే శాంతి భద్రతలు క్షీణించడం మొదలైందని విమర్శించారు. ఈవీఎంల ట్యాంపరింగ్‌లపై అబద్ధాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రిజర్వేషన్‌లు కొనసాగించాల్సిందే

## ఆర్ఎస్ఎస్‌చీఫ్



సంఘ్ పరివార్ తొలి నుంచి రాజ్యాంగం నిర్ధేశించిన అన్ని రిజర్వేషన్లకు మద్దుతగా నిలుస్తోందని స్పష్టం చేశారు ఆర్?ఎస్?ఎస్? చీఫ్ మోహన్ భగవత్. ఆర్?ఎస్?ఎస్? రిజర్వేషన్లకు అనుకూలమైనా కొందరు సోషల్ మీడియాలో తప్పుడు వీడియోలతో దుష్ప్రచారం సాగిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం కాదని అన్నారు.

అవసరమైనంత కాలం రిజర్వేషన్లు కొనసాగించాల్సిందే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల విషయంలో తమపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

2025 నాటికి రిజర్వేషన్ రహిత దేశంగా మార్చేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ ఎజెండా అమలు కోసం 2025 నాటి కల్లా రిజర్వేషన్లు సమూలంగా రద్దు చేసేందుకు మోదీ, అమిత్ షా ద్వయం ప్రయత్నిస్తోందని అందుకోసమే 400 ఎంపీ సీట్లను బీజేపీ అడుగుతోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దీనిపై మోహన్ భగవత్ స్పందిస్తూ, ఆరెస్సెస్ రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఓ వీడియోను కొందరు సర్క్యులేట్ చేస్తున్నారని, ఇది పూర్తిగా అవాస్తమని తోసిపుచ్చారు. ఎవరికోసం అయితే రిజర్వేషన్లు కేటాయించారో వారు అభివృద్ధి చెందేవరకు రిజర్వేషన్లు కొనసాగించాల్సిందే అన్నారు. రాజ్యాంగం ప్రకారం అమల్లో ఉన్న రిజర్వేషన్లకు తామెన్నడూ వ్యతిరేకంగా మాట్లాడలేదని పేర్కొన్నారు. అవసరమైనంత కాలం రిజర్వేషన్లు కొనసాగించాల్సిందేనని ఆయన తేల్చిచెప్పారు.

## రాముడు అందరివాడు.. మనమూ జైశ్రీరాం అందాం :



మనం సైతం జై శ్రీరామ్ అందామని.. శ్రీరామచంద్రుడు అందరివాడని.. బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాజధాని, కేంద్ర పాలిత ప్రాంతం, డీలిమిటేషన్‌లో అన్యాయం జరగవద్దు అంటే అడ్డుకునే శక్తి కేవలం గులాబీ కండువాకే ఉందన్నారు. 2014లో బడే భాయ్.. 2024లో చోటా భాయ్ మోసం చేశారన్నారు. రూ.30లక్షల కోట్లు రోడ్ సెస్ పేరిట వసూలు చేసి అందులో సగం సొమ్ముతో అంబానీ లాంటి వాళ్లకు రుణమాఫీ చేశారని ఆరోపించారు.

తెలంగాణ పుట్టుకను అవమానించిన వ్యక్తి మోదీ అని మండిపడ్డారు. పదేళ్లలో ప్రజలను మోసం చేసినవాడు నరేంద్ర మోదీ అని.. మనల్ని ప్రజలు ఓడించలేదు.. మనల్ని మనమే ఓడించుకున్నామన్నారు. కరీంనగర్ జిల్లాకు ఏం చేశారో చర్చకు సిద్ధమా బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్‌లో బీజేపీ-బీఆర్ఎస్ మధ్య పోటీ అన్నారు. పోటీలో కాంగ్రెస్ లేదన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ముక్కు మొహం తెలియని వారిని తీసుకువచ్చి నిలబెట్టారని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్‌కు జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి పోటీ చేయాలని ఉండేదని.. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్‌లో కరీంనగర్‌కు డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని ఆరోపించారు.

కాంగ్రెస్ అభ్యర్థికి కండువా లేకుండా తిప్పాపూర్ బస్టాండ్‌లో నిలబెడితే ఆ పార్టీ కార్యకర్తలు కూడా గుర్తించరన్నారు. 12 ఎంపీ సీట్లు బీఆర్ఎస్‌కి వస్తే రాష్ట్ర రాజకీయాలను శాసించే రోజు సంవత్సరంలోపు వస్తుందన్నారు. వరి పంటకు ఇస్తానన్న రూ.500 రూపాయల బోనస్ బోగస్ అయ్యిందని.. ఆరు హామీలు అమలుకావడం లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఉచిత బస్సు ఉచిత విద్యుత్ పథకాలు కూడా మాయం అవుతాయని.. 70ఏళ్ల వయసులో తుంటి విరిగినా కేసీఆర్ బస్సు యాత్ర పేరిట జనంలో తిరుగుతున్నారన్నారు.
తల్లిలాంటి పార్టీకి కష్టం వచ్చినప్పుడు పంచాయతీలు పక్కన బెట్టి ఎండను లెక్క చేయకుండా ముందుకు రావాలన్నారు. రోజులో ఉదయం గంట, సాయంత్రం గంట కష్టపడితే విజయం మనదేనన్నారు. పొటోలు దిగి వాట్సాప్‌లో పెట్టడం కాదని.. అన్నీ అడగాలి.. అధికార పార్టీకి తొత్తులుగా మారిన అధికారులు, తోకాడిస్తున్న పోలీసులు మళ్లీ మన మాట వినాలంటే మనకు 10-12 సీట్లు రావాలన్నారు. సంవత్సరంలోగా మళ్లీ కేసీఆర్ రాష్ట్రాన్ని శాసించే రోజు రావాలంటే.. మన గెలుపే సమాధానం కావాలన్నారు. పంచాయతీలు, పగలు పక్కనపెట్టి.. అందరూ కేసీఆర్ మనుషులేనన్నారు.
ం

## రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం

రాజన్న సిరిసిల్ల : పోలీస్ శాఖలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ గౌడ్ అనే హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం చెందాడు. కొద్ది రోజుల పాటు ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన1995 బ్యాచ్‌కు చెందిన శ్రీనివాస్ గౌడ్ శనివారం రాత్రి కామారెడ్డి జిల్లా తాడ్వాయి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గతంలో గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో సైతం హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి సౌమ్యుడిగా పేరు సంపాదించుకున్నారు. ఇటీవల కామారెడ్డి జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేన్‌కు బదిలీపై వెళ్లారు. శ్రీనివాస్ గౌడ్ సొంత గ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ కాగా గతంలోనే వారి కుటుంబం కామారెడ్డిలో స్థిరపడ్డారు.

శ్రీనివాస్ గౌడ్ మృతి పట్ల ఎల్లారెడ్డి పేట రూరల్ సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎల్లారెడ్డి పేట ఎస్.ఐ రమాకాంత్ గంభీరావుపేట ఎస్ఐ రామ్మోహన్, కోనరావుపేట ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## ఈ సారి కేంద్రంలో వచ్చేది హంగే..

మీరిచ్చే బలంతోనే కొట్లాడేది..
'రైతుబంధు పోయిందా? కరెంటు బంద్ అయ్యిందా? కోతలు వచ్చినయా? వడ్లు కొంటున్నరా? బోనస్ ఇస్తున్నారా? బోనస్ బోగస్ అయ్యిందా? ఇవన్నీ మోసాలు చేసిన తర్వాత గోదావరి ఎత్తుకుపోతా అనే బీజేపీకి గానీ.. వాగ్ధానాలను భంగం చేసిన కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది ? మేం అన్నీ మోసం చేసినా.. మళ్లీ మాకే ఓటేశారని అన్నీ పండవెడుతరు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచాలి. ఇవాళ తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్‌కు పంచాయితీ పడ్డది. ప్రజల తరఫున పొట్లాడే పంచు ఎవరు? పోయిన ఎలక్షన్ల కిందపడగొట్టి.. మళ్లీ ఇప్పుడు పంచుకమ్మంటరు. నేనేనా? బీఆర్ఎస్సేనా? కొట్లాడుదామా? యుద్ధం చేద్దామా? గోదావరిని కాపాడుకుందామా? కృష్ణాను కాపాడుకుందామా? మళ్లీ బీఆర్ఎస్ గవర్నమెంట్‌లాగా రైతుబంధు ఇచ్చుకుందామా? కంటి నిండా కరెంటును తెచ్చుకుందామా? ఇది జరగాలంటే సుధీర్‌కుమార్ గెలవాలి. మీరు నాకిచ్చే బలంతోనే కదా? కొట్లాడేది' అన్నారు.

## మనలో మనకే పడకే ఓడిపోయాం

రాజ్యాంగం, రిజర్వేషన్లు తొలగిస్తామని మోదీ అంటున్నారని మండిపడ్డారు. ఎన్డీఏ సర్కార్ అరాచకాలను అడ్డుకునే సత్తా గులాబీ జెండాకే ఉందని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీల పేరుతో చోటే భాయ్ మోసం చేశారని, 2014లో బడా భాయ్ మోసం చేశారని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై కేటీఆర్ ధ్వజమెత్తారు.
"రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు. రైతుల కష్టాలు మాత్రం రెట్టింపు అయ్యాయి. ఏటా 2 కోట్ల ఉద్యోగాల పేరుతో మోసం చేశారు. జన్‌ధన్ ఖాతాలు తెరిస్తే రూ.15 లక్షలు జమ చేస్తామన్నారు. తెలంగాణ పుట్టుకను అవమానించిన వ్యక్తి మోదీ. పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ హామీలు నెరవేర్చలేదు. పదేళ్లలో దేశ ప్రజలకు తీరని ద్రోహం చేశారు." అని కేటీఆర్ మండిపడ్డారు.

పదేళ్లలో దేశ ప్రజలకు ప్రధాని మోదీ తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. అన్ని ధరలు పిరం చేసిన పిరమైన ప్రధాని.. మోదీ అని విమర్శించారు. మతం పేరుతో ప్రజల మనసుల్లో విషం నింపుతున్నారని, అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్కు కనీసం వంద మందికి పైగా కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ ఒకరిద్దరున్నా వాళ్లు పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. ఆ ఒక్కరిద్దరిపై బీఆర్ఎస్ పైచేయి సాధించలేకపోతోందని పేర్కొన్నారు.

## బిజెపి ముసుగులో ఆర్ఎస్ఎస్

చేనేత వస్త్రాలపై జీఎస్టి పెంచి ఆఖరికి బట్ట కట్టుకొని పరిస్థితి తెచ్చిన మోడీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా- శిశు సంక్షేమ శాఖ మంత్రి. ములుగులో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, చీరల మీద సైతం జీ ఎస్టీ వేశారని మండిపడ్డారు. ఉద్యోగం అడిగితే దేవుడిని చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- %ూాఎజవతీఅంవఎవత్ -
%అభివృద్ధి అడిగితే అయోధ్య ను చూపిస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చి మూడు నెలల్లో 34 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గాంధీ ని చంపిన గాడ్సే మీ నాయకుడు అంటూ బ బిజెపిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గాడ్సే అంటే ఆర్ఎస్ఎస్, ఆర్ఎస్ఎస్ అంటే బీజేపీ అని హాట్ కామెంట్స్ చేశారు.

ముగ్గురు ప్రధానులు చేసిన కుటుంబంలో పుట్టిన రాహుల్ గాందీ కుటుంబానికి సొంత ఇల్లె లేదని గుర్తు చేశారు. మరి ప్రధాని మోడీ సూట్ 16 లక్షలు..మేకప్ కే ఎక్కువ డబ్బులు ఖర్చు అవుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపి రాజ్యాంగం మారుస్తాం అంటున్నారని, అలా అయితే మన హక్కులు పోతాయని, రిజర్వేషన్ లు పోతాయని సీతక్క గుర్తు చేశారు. ఇటువంటి పార్టీని చిత్తుగా ఓడించాలని సీతక్క పిలుపు ఇచ్చారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ బొమ్మ బొరుసు లాంటోళ్ళు

బండి సంజయ్

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓకే నానానికి బొమ్మ బొరుసు లాంటోళ్ళని ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజరాబాద్?లో ఇవాళ ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా బండి సంజయ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడాయాతో మాట్లాదారు.
బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు చుట్టపు చూపుకు వచ్చి పోయేవాళ్లని తెలిపారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నాన్ లోకల్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనీసం వాళ్ళ కార్యకర్తలకు కూడా తెలియదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతి పక్షాలు బండి సంజయ్ ని, రాములవారిని తిట్టాలి అంతే అన్నారు.ఐదు సంవత్సరాలనుండి పార్లమెంట్ పరధిలో మేము చేసిన అభివృద్ధిని ఇంటింటికి తీసుకెళ్తునామన్నారు. బీజేపీ అభివృద్ధి చేయలేదంటే ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు.

కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో హామీలు ఎందుకు నెరవేర్చలేదన్నారు. మోడీ ప్రధాని అయితేనే అభివృద్ధి జరుగుతుందని.. సర్పంచ్ లు, నాయకులు అంటున్నారని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ పార్టీ.. బీజేపీ స్వదేశీ పార్టీ.. అన్నారు. అంబేద్కర్ పార్ధివ దేహాన్ని ఢిల్లీలో కాకుండా ముంబై పంపించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ల వల్లనే నేను ప్రధాని అయినా అని చెప్పిన వ్యక్తి మోడీ అని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడింది బీజేపీ పార్టీ అన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చి పది సంవత్సరాలు అయింది ఎక్కడ రిసర్వేషన్ రద్దు చేయలేదన్నారు. రాముడు అంటేనే రాక్షసులకు భయం అని తెలిపారు.

### కాంగ్రెస్ హామీలు మరో జన్మ ఎత్తిన అమలు సాధ్యం కాదు

కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చిందని మరో జన్మ ఎత్తినా వాటిని అమలు చేయడం సాధ్యం కాదని మల్కాజిగిరి బీజేపీ లోక్ సభ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఇందు ఫార్చ్యూన్ విలాస్ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఈటల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్? హామీలు ఇస్తుంటే ఆర్థిక మంత్రిగా పని చేసిన వ్యక్తిగా వీటి అమలు సాధ్యం కాదని తాను మొత్తుకున్నానని తాజా మాజీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు కూడా కాంగ్రెస్ హామీలు అమలు చేస్తే రాజీనామా చేస్తానని చాలెంజ్ చేస్తున్నారు ఆ స్థాయికి పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలన్నారు.కాంగ్రెస్ హామీలు అమలు జరగాలంటే రూ.2 లక్షల కోట్లు కోవాలని కానీ రాష్ట్రంలో అదనంగా రూ.5 వేల కోట్లు కూడా ఖర్చుపెట్టలేని పరిస్థితి ఉందన్నారు. ఆలాంటప్పుడు కాంగ్రెస్ హామీల అమలు ఎలా సాధ్యమో ఆలోచించాలన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ జై శ్రీరామ్ పేరుతో ఓట్లు అడుగుతున్నారంటూ ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలకు ఈటల కౌంటర్ ఇచ్చారు. మోడీ అభివృద్ధిపేరుతో ఓట్లు అడుగుతున్నారే తప్ప కేవలం జై శ్రీరామ్ పేరుతో ఓట్లు అడుగుతున్నారనేది తప్పు అన్నారు. ఎవరైనా సరే కళ్లు నెత్తికెక్కిమాట్లాడకూడదని, మన పరిధి, మన స్థాయిని మించి మాట్లాడితే ప్రజలు గమనిస్తున్నారనే సోయి ఉండాలని హెచ్చరించారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు కోట్ల మందికి ఇండ్లు కట్టించిందని బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కల్పన గురించి గొప్పగా చెప్పిన కేసీఆర్ ఇళ్లను మాత్రం ఎక్కడా కట్టలేదని ఆరోపించారు. కేంద్రం 2 లక్షల 53వేల ఇస్తే కట్టినం అని చెప్పినవి 1 లక్ష 75 వేల ఇండ్లు అయితే పంచినవి 40 నుంచి 50 వేలు మాత్రమేనని విమర్శించారు.



# ఎదుల్లపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 28(అక్షరం న్యూస్)**

ములుగు నియోజకవర్గం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎదులపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సగర్వంగా ప్రత్యేక రాష్ట్రం సాధించుటలో అందరికీ తెలియవలసిన వ్యక్తి వారే శ్రీ పోరిక బలరాం నాయక్ మాజీ కేంద్రమంత్రివర్యులు వారు సోనియాగాంధీ యూపీఏ చైర్మన్ ఉన్నప్పుడు విద్యార్థుల ఆత్మ బలిదానాలు సకలజనుల సమ్మెలు తెలంగాణకు రావలసిన నిధులు ప్రతి ఒక్క విషయాన్ని అమ్మ సోనియమ్మకు వారు భాషలో మాట్లాడి తెలంగాణ రావడానికి పైలు పై సిగ్నేచర్ సంతకం పెట్టించిన మహానుభావులు బలరాం నాయక్ ఎన్నో అంతర్జాతీయ రహదారులు గిరిజన యూనివర్సిటీలో గ్రామాల రహదారులు రిజర్వాయర్ ప్రాజెక్టుల అభివృద్ధి పనులు ఉద్యోగ అవకాశాలు జలయజ్ఞం నీటి సరఫరా ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు వేలకోట్ల నిధులు తేచ్చిన ఘనుడు బోలా శంకరుడు బలరాం నాయక్ ఈరోజు మహబూబాద్ ఎంపీ మాలోత్ కవితమ్మ వారి తండ్రి రెడ్యానాయక్ రాజకీయ జీవితం వారికి పెట్టింది కాంగ్రెస్ పార్టీ ఒకనాడు ఇదే కవితమ్మ ను ఎమ్మెల్యే గెలిపించుకొని వేల కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి పనులు నిధులు తెచ్చిన ఘనుడు బలరాం నాయక్ కవితమ్మ ఈరోజు రాజకీయంగా పబ్బం గడుపుతుందంటే కాంగ్రెస్ పార్టీ చలువే ఏ ఒక్కనాడు ములుగు నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో కట్టెడు మట్టి పోసిన దాఖలు లేవు ఈసారి కేంద్రంలో బలరాం రాహుల్ గాంధీ గారు భారత ప్రధానమంత్రి కావడం నూటికి నూరు శాతం ఖాయం బిజెపి ఇతర శక్తులు పార్టీలు తప్ప ప్రతి ఒక్క పార్టీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలం మన బలరాం నాయక్ మళ్లీ కేంద్రంలో మంత్రిగా బాధ్యతలు పొంది మనకు వేల కోట్ల నిధులు తెస్తాడు మళ్లీ అవసరం నిత్య ఇదే విమర్శించే వారంతా మన మంత్రి కాబోయే బలరాం నాయక్ ను కలుస్తారు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు ఈ క్లస్టర్ సమావేశం నిర్వహించాము ప్రతి ఒక్కరూ బూత్ కమిటీ అధ్యక్షులు మీయొక్క బూతు పరిధిలో ప్రతి ఒక్క ఓటర్ను సంప్రదించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూటికి నూరు శాతం కృషి చేయాలని నియోజకవర్గ పరిధిలో భారీ మెజారిటీని అమ్మ సోనియమ్మకు ప్రతి తెలంగాణ బిడ్డ కానుక ఇవ్వాలని ప్రతి ఒక్క కార్యకర్తను కోరుకుంటున్నాం బలరాం నాయకునికి భారీ మెజార్టీతో గెలిపిద్దాం కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపిద్దాం అన్నారు సారయ్య ఈ కార్యక్రమంలో చల్ల నారాయణరెడ్డి టీపీసీసీ రాష్ట్ర నాయకులు, లావణ్య వెంకన్న జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలో, కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ, ఇర్పరాజేశ్వరరావు మాజీ సర్పంచ్, పులుస%శీ% వెంకన్న, దేశ్య, ముసుకు వెంకన్న రమేష్, సన్ప శైలజ కుమార్, కర్ధూరి కుమార్ స్వామి, ఎంపిటిసి పరిధి కార్యకర్తలు పాల్గొన్నారు



## ఓటాయిలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్సింగ్

మహబూబాబాద్ జిల్లా/ కోత్త గూడ/ ఏ(పిల్ 28(అక్షరం న్యూస్) ములుగు నియోజకవర్గం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయిలో మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి గ్రామానికి చెందిన బుగ్గల ఉప్పలయ్య రాధారపు వీరస్వామి చింతరాజు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో బుగ్గల ఉప్పలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు చేరుతున్నాయి ఉచిత విద్యుత్ కానీ, ఉచిత బస్సు మహిళలకు ప్రయాణం , వంటగ్యాస్ 500 కు ఆరోగ్యశ్రీ ప్రతి ఒక్క సంక్షేమ పథకం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుంది రానున్న ఆగస్టు 15 లోపు రెండు లక్షల రైతుల రుణమాఫీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి చేస్తారు గ్రామ గ్రామాన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు చేకూరుతాయి ప్రతి ఒక్క సంక్షేమ పథకం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం బిఆర్ఎస్ పార్టీ హామీలు తప్ప నెరవేర్చింది లేదు అందుకే స్వచ్ఛందంగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఉన్నారు వీరికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్సింగ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్యాల సారంగపాణి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు దాడి కోటి లింగం, దయ్యాల కట్టమల్లు గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు, రాజకుమార్ మాజీ ఉప సర్పంచ్, ల్యదల్ల సోమనర్స్ మాజీ ఉపసర్పంచ్ గట్టి రాములు వార్డ్ మెంబర్ గట్టి నాగరాజు టి రాజు మండల రాంచందర్ మండల శ్రీను, కోరే శ్రీను, యేషబోయిన సైదులు మడిపల్లి వెంకన్న, పయ్యావుల శరబంధం పున్నం కుమార్ ఈక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## నా ఖమ్మం జిల్లాలో ప్రజాసేవే లక్ష్యం

.కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి
.గొల్లగూడెం ఈద్గా గ్రౌండ్ లో వాకర్లతో ఆత్మీయ ముచ్చట
కూరగాయల మార్కెట్ లో ప్రచారం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 28/ అక్షర న్యూస్ :/**

నా సొంత ఊరు అయిన ఖమ్మం జిల్లాలో ప్రజా సేవ చేయడమే లక్ష్యమని, అందుకే ఎంపీ గా పోటీ చేశానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచారం చేపట్టారు. తొలుత 14వ డివిజన్ లోని గొల్లగూడెం ఈద్గా మైదానంలో వాకర్లతో కలిసి నడిచారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ముచ్చటించారు. స్థానికంగా కమతం రామకృష్ణ నివాసానికి వెళ్లి.. తేనేటి విందు స్వీకరించారు. వ్యాపారం ఎలా సాగుతోంది అంటూ రాపర్తి నగర్ లోని కూరగాయల మార్కెట్ సందర్శనలో వ్యాపారులను అడిగారు. దుకాణం.. దుకాణానికి తిరిగి హస్తం గుర్తుపై ఓటేసి .. భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంగణంలో మాజీ కార్పొరేటర్ తోట రామారావు షాప్ నకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తన స్వగ్రామం కూసుమంచి మండలం చేగొమ్మ అని, ఖమ్మంలో గృహం ఉందని అన్నారు. ఎంపీ గా జిల్లా ప్రజలకు నేరుగా ప్రజా సేవ చేసుకుంటానని తెలిపారు. అంతకుముందు పూలు జల్లుతూ.. కోలాటం నృత్యాల నడుమ ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమాల్లోమాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి రైట్ ఛాయిస్ అధినేత మెండెం కిరణ్ నాయకులు మియా భాయ్ కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు మల్లేపల్లి సర్పంచ్ బండి వెంకన్న బొమ్మిడి శ్రీనివాస్ సాయికిరణ్ తోట ప్రసాద్ షరీఫ్ యోగా గురువు బోస్ వద్దేబోయిన శ్రీనివాసరావుతాళ్లూరి రాము తదితరులు పాల్గొన్నారు.



## జవహర్నగర్ మీనాక్షి ఆసుపత్రిలో దారుణం...

**రీనా అనే పన్నెండు సంవత్సరాల పేషెంట్ ను చికిత్స నిమిత్తం మీనాక్షి ఆస్పత్రిలో చేర్పించిన తల్లిదండ్రులు, పట్టించుకోని ఆసుపత్రి సిబ్బంది...**

**సమాచారం తెలుసుకునేందుకు వెళ్లిన మీడియా వారిపై బెదిరింపులకు పాల్పడిన హనుమాండ్లు అనే వ్యక్తి**




**జవహర్ నగర్,అక్షరంన్యూస్:**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నివాసముంటున్న రవి, చిట్టీ ల యొక్క కూతురు రీనా కు ఆరోగ్యం బాగాలేకపోవడంతో చికిత్స నిమిత్తం బాలాజీ నగర్ లోని మీనాక్షి ఆసుపత్రిలో రాత్రి 12 గంటల సమయంలో చేర్పించారు.నైట్ డ్యూటీలో ఉన్న డాక్టర్లు నర్సులు గ్లూకోజ్ పెట్టి చేతులు దులుపుకున్నారు. గ్లూకోస్ పెట్టిన వెంటనే రక్తం కారుతుందని తల్లి చెప్పడంతో నర్సు వచ్చి సరిచేసి ఇక ఏమి కాదు అని చెప్పి తిరిగి వెళ్ళిపోయింది. అలాగే బ్లడ్ కారుతూ పెషేంటూ వేసుకున్న గౌను, పెషేంటూ పడుకున్న మంచంతో పాటు పేషంటు కూడా పూర్తిగా రక్తంతో తడిసిపోయింది.కొంత సమయం తరువాత గమనించిన నర్సు రక్తాన్ని పూర్తిగా ఎవరికి కనిపించకుండా తుడిచివేస్తుంది. గమనించిన తల్లిదండ్రులు కొన్ని వీడియోలు ఫోటోలు తీసి మీడియాకు సమాచారం అందించడంతో, ఉదయాన్నే మీనాక్షి ఆసుపత్రికి వెళ్లిన మీడియా వారు డాక్టర్ లేరు కద తన ఫోన్ నంబర్ చెప్పండి అని అడిగినందుకు ఆసుపత్రి లోని హనుమాండ్లు అనే వ్యక్తి మీకు ఏమి పని లేదు, మీరు ఎందుకు వొచ్చారు, అని మీడియా వారిని బెదిరిస్తూ, అటు పెషేంటు కుటుంబ సభ్యులను, ఇటు మీడియా ప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తున్న హనుమండ్లు...ఆసుపత్రిలో ఇలా జరగడం మా తప్పే అమ్మాయికి ఏమి కాదు అని సర్దు చెప్పుకునే ప్రయత్నం చేస్తున్న హనుమండ్లు అనే వ్యక్తి...

జవహర్ నగర్ లోని పరిసర ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులో ఆసుపత్రులు లేకపోడం వలన, పెదప్రజలు నివసించే ప్రాంతం కాబట్టి, ఇదే ఆదునుగా అధిక మొత్తంలో ఫీజులు కూడా వసులు చేస్తూ కోట్లకు పడగ లెత్తి ఆసుపత్రి కి వచ్చేవారిని ఈ విదంగా బయ భ్రాంతులకుగురి చేస్తున్నాడు హనుమాండ్లు అనే వ్యక్తి.ఇది మీనాక్షి ఆసుపత్రిలో రోజూ జరిగే తతంగమే అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా జిల్లా మెడికల్ అధికారులు ఇలాంటి ఆసుపత్రులపై తగిన చర్యలు చేపట్టి పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని బాధితులు కోరుతున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ శాసనసభ్యులు పెద్ది



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 28 అక్షరం న్యూస్/**

నర్సపేట రూరల్ మండలం రాజపల్లె, ముగ్దుంపురం, గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..– కేసీఆర్ ప్రభుత్వం దశాబ్ది కాలం పాటు అధికారంలో ఉంది.– బిఆర్ఎస్ కంటే ఇంకా మెరుగైన అభివృద్ధి కావాలని ప్రజలు కాక్షించారు..– అందుకే మార్పు కావాలే.. మార్పు రావాలే అన్నారు... మార్పు వచ్చింది.. కానీ ఎం మార్పు వచ్చిందో కాస్త జనాలు ఆలోచించాలి..– నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కేసిఆర్ నర్సంపేట అభివృద్ధికి సంపూర్ణంగా నిధులు ఇవ్వడం జరిగింది...– కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రికి ఎలాంటి సత్సంబంధాలు లేవు, కావున నర్సంపేట అభివృద్ధి ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

– వీళ్ల ఆనాలోచితమైన చర్యల వల్ల ఈనాడు కరువు వచ్చింది.– ఈరోజు సరిపడా గోదావరి సాగునీరు ఉన్నా కూడా వాటిని ఒడిసి పట్టె తెలివి వీళ్లకు లేదు.– తద్వారా పంటలన్ని ఎండిపోయాయి..

– బోనస్ హామీ ఇస్తామన్నారు.. అధికాస్తా బోగస్ అయ్యింది.– '420' హామీలిచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలి..– రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని 'మాలోత్ కవిత'కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెల్పించాలి.– కాబట్టి ఓటరు మహాశయులారా ఆలోచించండి.. మళ్లీ మోసపోకండి.. అభివృద్ధికి పట్టం కట్టండి...

ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు,ఆర్ ఎస్ ఎస్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



## మాదన్నపేట చెరువు వద్ద ఏర్పాటుచేసిన మోటార్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి





**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్ /ఏప్రిల్ 28 అక్షరం న్యూస్/**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల బృందం ఆయకట్టు రైతుల తో కలిసి మాదన్నపేట చెరువు వద్ద ఏర్పాటు చేసిన 50%ట్రజూ% గల 5 మోటార్ల పనితీరును పరిశీలించారు. మాదన్నపేట ఆయకట్టు రైతులతో కలిసి చివర ఆయకట్టు వరకు నీటిని అందించడం కొరకు సుమారు 4 గంటలుగా కాలువ వెంబడి ఉన్న వివిధ లిబుర్రలనులి పరిశీలించి వృధాగా పోతున్న కొన్ని బుర్రలను కడుతూ చివరి వరకు నీటిని వెళ్లే కొరకు చివరి ఆయకట్టు రైతులకు రెండు రోజులు కింది ఆయకట్టు రైతులకు రెండు రోజులు నీటిని వాడుకోవాలని చెరువు దగ్గర ఉన్న రైతులను చివరఆయకట్టు వరకు ఉన్న రైతులను సమన్వయం చేస్తూ అందరూ కూడా కలిసి కట్టుగా నీటిని పొదుపుగా వాడుకోవాలని చివరి ఆయకట్టు కు నీటిని అందించాలని వారు రైతులను వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య కౌన్సిలర్ ఎలకంటి విజయ్ మాజీ మండలపరిషత్ వైస్ ప్రెసిడెంట్ చింతల సాంబారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మేరుగు సాంబయ్య మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్ కాంగ్రెస్ మండల నాయకులు అదిరెడ్డి నాడేం నాగేష్ మండల కార్యదర్శి శ్యామ్ 14 వ డివిజన్ ఇంచార్జ్జి రామోజు మురళి రైతులు నాడేం సారంగం నర్సయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రిశికేశ్ నుండి అంతర్జాతీయ యోగ టీచర్ గా ట్రైనింగ్ సర్టిఫికేట్ అందుకుంటున్న శంకరాచార్య




**జవహర్ నగర్, అక్షరంన్యూస్:**

మేడ్చల్ జిల్లా, జవర్ నగర్ వాసి అయిన జర్నలిస్ట్ శంకరాచారి ఉత్తరాఖండ్ రాష్ట్రంలో యోగ నగరిగా పిలువబడే రిశికేశ్ లోని అప్పర్ తపోవన్ లో నెల రోజులపాటు హఠ యోగ, అష్టాంగ విన్యాస యోగ, పతంజలి యోగ విద్యలో సాధనను విజయవంతంగా పూర్తిచేసుకుని అంతర్జాతీయ యోగ టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ను పొందారు. వివరాలలోకి వెళ్తే రిశికేశ్ లో ప్రముఖ యోగ ఆశ్రమమైన రుద్రయోగ్ పీట్ లో ప్రసిద్ది చెందిన యోగ గురువు గగన్ జైన్ వద్ద హఠ యోగవిద్యను, అనుజ్ ఆచార్య వద్ద అష్టాంగ యోగవిద్య, అజయ్ ఆచార్య వద్దనుండి పతంజలి యోగను నేర్చుకున్నారు. ఇందులో భాగంగా షట్ క్రియలు వివిధ రకాల యోగాసనాలు, ఉజ్జాయిని భస్త్రికాది ప్రాణాయామాలు, బంధనాలు వాటి ప్రయోజనాలు, ధ్యానం, యోగ నిద్ర, సాంఖ్యయోగం, శరీర నిర్మాణ శాస్త్రం మొదలగు అనేక యోగరహస్యాలను అభ్యసించి నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నేను నేర్చుకున్నది అణువంత నేర్చుకోవాల్సింది కొండంత ఉందని, నిత్య విద్యార్థిగా ఉంటూ నేను నేర్చిన యోగ విద్యను పదిమందికి నేర్పుతూ వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని పంచే ప్రయత్నం చేస్తానన్నారు. పరమేశ్వరుడు లోకహితం కోరి హఠ యోగ ను అందించగా, పతంజలి మహర్షి వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, ఇతిహాసములను మధించి అందులో ఉన్న యోగ సాధనములపై పరిశోధనలు జరిపి దారమున మనులను గూర్చినట్లు యోగమును ఒక్కచోట చేర్చినాడని, అవే ఈ రోజు పతంజలి యోగసుత్రముల పేరిట లోక ప్రసింది చెందినవని తెలియజేశారు. ఈ యోగమును వయోబేధము, తరతమ బేధము లేకుండా ప్రతిఒక్కరూ అను నిత్యం సోమరితనం లేకుండా సాధన చేయడం వలన సంపూర్ణ శారీరక మానసిక ఆరోగ్యం తోపాటు ఆనందాన్ని, ప్రశాంతతను, ఆధ్యాత్మిక ఉన్నతిని పొందవచ్చని తెలిపారు.

## ప్రశాంతంగా ఆర్.జె.సి, ఆర్.డి.సి ప్రవేశ పరీక్ష నిర్వహణ

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ – 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ప్రభుత్వ డీగ్రి కళాశాలలో జరిగిన మహాత్మ జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ జూనియర్, డిగ్రీ కళాశాల ప్రవేశ పరీక్షలను ఆదివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తనిఖీ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ జూనియర్, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు నిమిత్తం నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ పరీక్షను పెద్దపల్లి జిల్లాలో 5 పరీక్షా కేంద్రాలలో నిర్వహించినట్లు, 1263 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు రిజిస్టర్ చేసుకోగా, 1140 మంది విద్యార్థులు ఆదివారం నిర్వహించిన పరీక్షలకు హాజరయ్యారని, 123 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహణకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లను నియమించిపారదర్శకంగా పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదు...

**దేవుళ్లను అడ్డం పెట్టుకొని పథకాలను అమలు చేస్తామని దొంగ ఓట్లు వేస్తున్నారు...**
**కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామ అభివృద్ధికి నిదర్శనం...**
**కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపిస్తే ప్రజలను మోసం చేసింది....**
**రిజర్వేషన్లు కేవలం వివేక్ కుటుంబానికేనా సామాన్యులకు కాదా...**
**మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**





**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 28 అక్షరం న్యూస్**
ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజా కోర్టులో పరాభవం తప్పదని ప్రజలే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంతిని నియోజకవర్గంలోని పలిమేర్ల గ్రామంతో పాటు మహాముత్తరాం మండలం బోర్లగూడెం గ్రామాలలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మొదటగా పలిమేర్ల గ్రామం వద్ద నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారికి స్వాగతం పలికి పెద్దఎత్తున బైక్ ర్యాలీని నిర్వహించారు.అనంతరం పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... దేవుళ్లను అడ్డం పెట్టుకొని పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దొంగ ఓట్లు వేస్తుందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామ అభివృద్ధికి నిదర్శనమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపిస్తే ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర చేసి మళ్లీప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తున్నారని అన్నారు. మన ఊరు మనబడి, కొత్త జిల్లాలు, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు, రోడ్లు, తాగునీరు అన్ని సంక్షేమ పథకాలను కేసీఆర్ తీసుకువచ్చి తెలంగాణను ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంట పొలాలకు సాగునీరు అందక పోవడం, కరెంటు కోతలు, రైతుల ఆత్మహత్యలు, ఆటో డ్రైవర్ ల ఆత్మహత్యలు మొదలయ్యాయని విమర్శించారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే తెలంగాణలో సాగు నీరు అందక పోవడంతో 20 లక్షల ఎకరాల పొలాలలో ఎండిపోయాయని పేర్కొన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎంతో కృషి చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు వేయమని అడగడానికి వచ్చిన సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలు ఏమయ్యాయని ఎందుకు ఇవ్వడం లేదని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.







డీఎస్సి పెట్టి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కనీసం ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ఈ సమయంలో ప్రశ్నించే నాయకుడు ఎంతో అవసరమని, ప్రశ్నించే వారిపై పోలీసులతో కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు.రిజర్వేషన్లను వాడుకోవడానికి, వారి ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే వివేక్ కుటుంబం రాజకీయాల్లోకి వస్తుందని కార్పొరేట్ నాయకులకు ప్రజా సమస్యలు ఏ విధంగా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ సారీ పార్లమెంటు ఎన్నికల్లో సామాన్య వ్యక్తిగా, సింగరేణి కార్మికుడిగా ఎంతో రాజకీయ అనుభవం కలిగిన తనను గెలిపిస్తే ప్రభుత్వంతో పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూనిర్వసుతులని మోసం చేస్తున్న సింగరేణి యజమాన్యం

**-పట్టించుకోని కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు**
**- బిజెపి మండల అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం లదనాపూర్ గ్రామంలోని భూ నిర్వాసితులను సింగరేణి యాజమాన్యం మోసం చేస్తుందని రామగిరి మండల బిజెపి అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం బిజెపి ఎన్నికల ప్రచార భాగంగా రామగుండం డివిజన్ ఓసిపి టు విస్తరణలో భూములు కోల్పోయిన లద్నాపూర్, రచ్చపల్లి గ్రామస్థులతో మాట్లాడగా వారు అనేక విషయాలు తెలియజేయడం జరిగింది.. ఓసిపి 2 విస్తరణలో భాగంగా లద్నాపూర్ రచ్చపల్లి గ్రామాలకు సంబంధించిన వారికి మంథని మండలంలోని బిట్టుపెల్లిలో ప్రభుత్వ భూమిని రచ్చపల్లి గ్రామానికి 577 పట్టాలు, లద్దనాపూర్ గ్రామానికి చెందిన 157 పట్టాలు ఇచ్చి భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యాయని మీరు ఖాళీ చేసి అక్కడికి వెళ్లి ఇల్లు కట్టుకోవాలని నష్టపరిహారాన్ని చెల్లించామని వారికి చెప్పారు కొందరు వారి కుటుంబ సభ్యులలో పెళ్లి ఉన్నదని అప్పులు ఉన్నాయని వీరిచ్చిన ప్రభుత్వ పట్టా భూమిని అమ్ముకొని మా సమస్యలు తీర్చుకుందామని అనుకోని కోన్నవారికి రిజిస్ట్రేషన్ చేద్దామని మంథనిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కి వెళ్తే ఇది ప్రభుత్వ భూమి అసైన్మెంట్ ల్యాండ్ దీని రిజిస్ట్రేషన్ చేయరాదని వారు చెప్పడంతో సింగరేణి యాజమాన్యం మమ్మల్ని మోసం చేసిందని వీళ్ళు బాధపడుతున్నారు లగ్నాపూర్ గ్రామానికి చెందిన కొందరికి పన్నూరు, రత్నాపూర్ గ్రామపంచాయతీలో భూములు ఇస్తే పట్టాలు ఇచ్చిన తర్వాత వారికి రిజిస్ట్రేషన్ అవుతుంది మాకు ఎందుకు రిజిస్ట్రేషన్ అవ్వడం లేదు ఇది ఎక్కడి న్యాయం అని వాళ్ళు వాపోయారు. అధికారులని అడుగుతే సింగరేణి కొని ప్రభుత్వం ద్వారా పట్టాలు ఇచ్చింది కనుక అది రిజిస్ట్రేషన్ అవుతది కానీ ఇది ప్రభుత్వ భూమి ఇది అలా కాదు అధికారుల చుట్టూ తిరుగుతే వాళ్లను పట్టించుకునే నాయకులే లేరు అని వారు బిజెపి నాయకుల ముందు చెప్పారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మోలుమురి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు కేవలం ఓట్ల కోసమే తప్ప వీరి సమస్యలు పట్టించుకోవడంలేదని సింగరేణి యాజమాన్యం భూనిర్వస్తుతులని అనేక రకాలుగా ఇబ్బంది పెడుతుందని సింగరేణి యాజమాన్యానికి ఈ రెండు పార్టీ నాయకులు సింగరేణి యాజమాన్యానికి తొత్తుగా మారారాణి అన్నారు. సింగరేణి భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు లేవు ఉపాధి లేదు కనీసం ఉపాధి హామీ పథకాన్ని కూడా ఇక్కడ అమలు లేకుండా చూస్తున్నారు. మరి ఇక్కడి నాయకులు కేవలం ఓట్ల కోసమే వీళ్ళని వాడుకుంటున్నారు తప్ప వీరి సమస్యలు వారికి కనిపించడం లేదా అని అన్నారు సింగరేణి భూనిర్వశితుల సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, జిల్లా కలెక్టర్, కరీంనగర్ జిల్లా రిజిస్టర్ ఆఫీసర్ రిజిస్టర్ డిఐజి, మంథని ఆర్ డి ఓ, సింగరేణి సిఎన్ఎండి, ఆర్జి త్రీ జి ఎం దృష్టికి తీసుకువెళ్లి వీరి సమస్యలు పరిష్కారం అయ్యేలాగా భారతీయ జనతా పార్టీ కార్యచరణ రూపొందిస్తుందని భూ నిర్వాసితులకు అండగా ఉంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో తీగల శ్రీధర్, దొంతుల సురేష్, కన్నూరి మోహన్, మైదా మహేష్, చిప్ప అనిల్, శ్రీనివాస్ అధిక సంఖ్యలో భూనిర్వశితులు ప్రజలు పాల్గొన్నారు..

## కొలిమికుంటలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**-పాల్గొన్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్యాల మహేందర్**



**చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని కొలిమికుంట గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గత నాలుగు రోజులు ప్రచారం నిర్వహించి గడపగడపకు వెళ్లి కొలిమిగుంట గ్రామములో ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్యాల మహేందర్,మాజీ ఉపసర్పంచ్ తిరుపతి,సత్తు నరసయ్య,మల్యాల నారాయణ,మోదంపల్లి రాజేందర్,ఇంచార్జ్ గుడిపాటి వెంకటరమణారెడ్డి,రైతు సమన్వయ సమితి గ్రామం అధ్యక్షులు సత్తు తిరుపతి, ఆవుల తిరుపతి,చుక్కల కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## నేడు జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి

**- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ట తిరుపత యాదవ్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఎప్రిల్ 28 అక్షరం న్యూస్::**
రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని సత్య ఫంక్షన్ హాలులో నేడు సోమవారం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల శీను బాబు హాజరుకానున్నారు కావున మండలంలోని ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ , ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మంథని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు
తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న తెలిపారు..

## గోమాస శ్రీనివాసును భారీ మెజారిటీతో గెలిపించండి

**-రామగిరి మండల అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గోమాస శ్రీనివాసుని భారీ మెజారిటీతో గెలిపించాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ కోరారు. ఆదివారం ఇంటింటా ప్రచారంలో భాగంగా రామగిరి మండలం లద్దనాపూర్ గ్రామంలో బిజెపి నాయకులు ప్రచారం చేయడం జరిగింది. సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ ని గెలిపించాలని ప్రజలను కోరారు. దేశంలో నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధాని కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వ పథకాలు సంక్షేమం ప్రజలనమ్మకాన్ని నిలబెట్టుకున్న నాయకుడని 400 సీట్లలో మన పెద్దపెల్లి కూడా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో తీగల శ్రీధర్, దొంతుల సురేష్, చిప్ప అనిల్, కన్నూరు మోహన్, మైదా%శీ% మహేష్, ఆర్ శ్రీనివాస్, పవన్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..



## నాలుగు దశాబ్దాల తరువాత.. పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



**జ్యోతి నగర్ ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని సెక్టర్స్ 2 సింగరేణి హై స్కూల్ పూర్వ విద్యార్థులు 41 సంవత్సరాల తర్వాత ఆదివారం కలుసుకున్నారు.. 1983 10వ తరగతి బ్యాచ్కు చెందిన సింగరేణి స్కూల్ విద్యార్థులు హైదరాబాదులోని ఒక ఫంక్షన్ హాల్ లో సమావేశమయ్యారు. సుదీర్ఘకాలం తర్వాత కలుసుకున్న పాత మిత్రులు ఒకరినొకరు ఆ లింగనాలు చేసుకుని యోగక్షేమలాడి తెలుసుకున్నారు. ఆనాటి పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంబరపడ్డారు. 1983 బ్యాచ్కు చెందిన విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు వ్యాపార రంగాల్లో పనిచేస్తున్నారు. మొత్తం 25 మంది ఈ సందర్భంగా ఆటపాటలతో వారంతా సందడి చేశారు. కార్యక్రమంలో బొల్లం మధు, శ్యాం కుమార్, ఆవుల సుధాకర్, వేణుగోపాల్, సత్య గోపాల్, సి రవి, ఏం రవి కుమార్, కుమారస్వామి, బంగారు మంజుల, ఏ మంజుల, సుధమయి, దుర్గా రత్నం, ఉపాధ్యాయురాలు ఉషారాణి పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిఎస్పీ తిరుపతి రావు

**మహబూబాబాద్ జిల్లా గంగారం ఏ(పిల్28(అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈరోజు గంగారం మండలంలో మహబూబాబాద్ డిఎస్పి శ్రీ తిరుపతిరావు గారు, గూడూరు సిఐ బాబురావు గారు, గంగారం ఎస్సై రవికుమార్ మరియు వారి సిబ్బందితో కలిసి మండలంలోని గంగారం, కోమట్ల గూడెం, చింతగూడెం, జంగాలపల్లి, మర్రిగూడెం, కామారం, పొనుగొండ్ల గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్ లను, ఓటర్లకు కల్పించిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలతో నిర్వహించిన సమావేశాలలో మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు గారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసువారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, అక్రమ మద్యం, డబ్బు రవాణాకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## గోదావరి నీళ్లు అందించడమే లక్ష్యం

### మంత్రి తుమ్మల

రానున్న రోజుల్లో వైరా ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీళ్లను తెచ్చి లంకాసాగర్ ప్రాజెక్ట్ నింపుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలో ఆయన నేడు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ వేంసూరు మండలం లో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు.గోదావరి నీళ్లు తప్ప ఏ పదవులు నాకు ముఖ్యం కాదన్నారు. , గతంలో చేసిన వారందరినీ మరిపించే విధంగా శ్రీరాముడి దయతో అభివృద్ధి చేసే అవకాశం కలిగిందన్నారు.మంచి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి రఘురాం రెడ్డి భారీ మేజార్టీతో గెలిపించాలన్నారు.. కొంతమంది చేతగాని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు%ౌ%. కష్టాలు , అప్పులు ఉన్నప్పటికీ , విచ్చిన్నమైన పరిపాలనను సరిదిద్ది అన్ని గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. స్వాతంత్ర దినోత్సవం నాటికి 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేస్తామని ఇప్పటికే సీఎం ప్రకటించారని తెలిపారు. రైతుల్లో చిరునవ్వు చూసేందుకు ఎన్ని ఇబ్బందులు ఉన్న రుణమాఫీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు.



# ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఆర్డీవో


**దేశాయిపేట కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఆర్డీవో శ్రీధర్**



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని దేశాయిపేట లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని. డి.ఆర్.డి.ఓ సందర్శించారు.దాన్యం కొనుగోలు సెంటర్లో కొనుగోలు చేసిన ధాన్యం 800 క్వింటాల్లు నిల్వ ఉన్నందున లారీల కొరత,ట్రాన్స్పోర్ట్ సమస్య ఉన్నదున డిఆర్డిఓ లారీ అసోసియేషన్, జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. డీపీఎం ప్రవీణ్ కుమార్, ఏపీఎం నర్మదా , ఏపీఎం రాజేశ్,,సీసీ చంద్రనారాయణ లు పాల్గొన్నారు.

# పేద ప్రజల అండ కాంగ్రెస్ జెండా కాంగ్రెస్ ప్రభుత్వం తోటే పేదలకు సమన్యాయం ప్రేమ్ సాగర్ రెడ్డి



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్)

గుడ్లపల్లి.గ్రామం లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ తరుపున ఇంటింటి ప్రచారం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆదివారం ఓదెల

మండల%శీ%లొని గుడ్లపల్లి గ్రామము నుండి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తరఫున ఇంటి ఇంటి ప్రచారం ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శుద్ధితో అమలు చేస్తుందని ఈ పార్లమెంటు ఎన్నికలలో శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుంది అని అన్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో, అధిక ధరలతో మరియు నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో మరియు పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరి కోరారు. మళ్ళీ తిరిగి సంతోష వంతమైన ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13 వ తేదీన హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రైతులందరిని తరుగు, తాలు పేరిట నట్టేట ముంచారని కానీ మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. బి.ఆర్.ఎస్ మరియు బిజెపి పార్టీల వారికి ప్రజలందరూ మే 13వ తేదిన ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. అదేవిధంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి. సింగిల్ గుండా చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ కందుల సదాశివ్ ముప్పాల శంకర్ రఘుపతి రెడ్డి కందుల అశోక్ మల్లేష్ యాదవ్ తిరుపతిరెడ్డి రవీందర్ రెడ్డి అనిల్ రెడ్డి సాయి చొప్పరి రాజయ్య రఫీ పల్లె రాజయ్య తో పాటు నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో బీజేపీ ఇంటింటి ప్రచారం

- ఎంపీ ఎన్నికల్లో బండి సంజయ్ గెలుపుకి
- ఇంటింటి ప్రచారం చేసిన పట్టణ బీజేపీ నాయకులు



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో బీజేపీ బూత్ అధ్యక్షుల ఆద్వర్యంలో అన్ని బూత్ లలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపే లక్ష్యంగా ఇంటి ఇంటికి తిరిగి గతంలో ఆయన చేసిన పలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి రానున్న లోక్ సభ ఎన్నికల్లో బండి సంజయ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరినారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, జిల్లా కార్యదర్శి రాజన్నల రాజు, చిల్ల శ్రావణ్,బూత్ అధ్యక్షులు చల్ల అనూష్, స్వర్గం కళ్యాణ్, జిట్ట కుమార్, అనుకారి సాయి కృష్ణ, గుర్రం సమరసింహారెడ్డి తాడురి రామకృష్ణ, వడ్లూరి సుధాకర్, జాగిరి రాజేందర్, గంగు సంపత్, బోడిగె శ్రావణ్, పుదరి మధు, రంజిత్, బూరుగు నరేష్, దండే మహేష్, జాతరకొండ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు

# ఓబీసీ సామాజిక సమ్మేళనంలో పాల్గొన్న వరంగల్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్



వరంగల్ జిల్లా /దేశయ్ పేట్ /అక్షరం న్యూస్ : ఒబిసి సామాజిక సమ్మేళన కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎప్పుడైనా ఎన్నడైనా బీసీ లకు న్యాయం చేసేది- చేస్తున్నది కేవలం భారతీయ జనతా పార్టీ అని ప్రజలందరూ ఆలోచించాలన్నాడు.ఎక్కడైనా వంద ఓట్లు ఉన్నాయంటే దాంట్లో నలభై ఓట్లు బీసీ ప్రజలవే.భారత దేశ ప్రధానమంత్రి ఒక బీసీ అని , రేపు మీరు వేసే ఓట్లు ఒక ప్రధానమంత్రి ని నిర్ణయించే ఓట్లని అన్నాడు.మన కేంద్రం మంచి వర్గంలో 27 మంది ఓబీసీలకు స్థానం కల్పించారు. వీరిలో ఐదుగురు కేబినెట్ ర్యాంకుల్లో ఉన్నారు. ఇది ఓబిసి వర్గాల ఆకాంక్షల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం. ఆయుష్మాన్ భారత్ పథకంలో 10.74 కోట్లకు పైగా (54 కోట్ల మంది లబ్ధిదారులు) పేద, బలహీన వర్గాల కుటుంబాలు ఉన్నాయి.ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ..5 లక్షల ఉచిత వైద్య బీమా లభిస్తుంది అని అన్నారు.మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక బీసీ నాయకుడిని ముఖ్యమంత్రి చేస్తా అని ధైర్యంగా చెప్పిన పార్టీ బీజేపీ అని , రానున్న పార్లమెంట్ ఎన్నికల యుద్ధంలో మీరు నాకు మద్దతుగా ఉంటే వచ్చే అయిదు సంవత్సరాలు మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నాడు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ చైర్మన్ తెలంగాణ ఎం.బి.సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ తాండూరు శ్రీనివాస్, బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, పార్లమెంట్ ఓబీసీ మోర్చా ఇన్చార్జి వినయ్, బిజెపి నాయకులు డా. ఖాళీ ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, రత్నం సతీష్ షా, వంగాల సమ్మిరెడ్డి, వన్నాల వెంకట రమణ, రాష్ట్ర మరియు జిల్లాల ఓబిసి మోర్చ నాయకులు, జిల్లా పదాధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్త మృతి చెందగా అంతక్రియలో హాజరై పాడేమోస్తున్న కాజీపేట గుజ్జుల. .



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన ఆదికేశవరావు సీనియర్ బిజెపి నాయకులు మరియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గుండెపోటుతో మృతి చెందగా మరణ వార్త విని ఆదివారం కనగర్తి గ్రామానికి చేరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించి పార్టీ నాయకుడిని పార్థివ దేహాన్ని పాడే పై పడుకోబెట్టి స్మశాన వాటికకు తీసుకెళ్లిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి కాసిపేట లింగయ్య వారి పార్థివ దేహం పై బిజెపి జండా కప్పి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కర్రి సంజీవరెడ్డి కన్నా అంజయ్య పెండింటి రాజు శనిగరపు రమేష్ పల్లె సదానందం క్రాంతి సమ్మయ్య జ్యోతిబసు పృధ్వీరాజ్ సతీష్ తదితర పార్టీ నాయకులు కన్నీటి వీడ్కోలు పలికారు

# వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఓబిసి సామాజిక సమ్మేళనంలో పాల్గొన్న వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



వరంగల్ జిల్లా /దేశాయ్ పేట్ /అక్షరం న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు దేశాయ్ పేట్ లోని కేఆర్ గార్డెన్స్ లో ఓబీసీ మోర్చ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిమళ్ల మహేష్ అధ్వర్యంలో బిజెపి ఓబిసి మోర్చా వరంగల్ సామాజిక సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు బీసీ లకు చేస్తున్న అభ్యున్నతి గురించి వివరించారు.బీసీలకు బిజెపిలోనే సముచిత స్థానం దక్కుతుంది,అధిక శాతం బీసీలకు సీట్లు ఇచ్చిన ఘనత బిజెపిదే అన్నాడు.తెలంగాణాలోనూ అదే పద్ధతిని కొనసాగిస్తుంది. బీసీలు ఏకతాటి పైకి వస్తేనే రాజకీయంగా బలపడుతము, జాతీయ ఓబీసీ కమిషన్కు రాజ్యాంగ హెూదా కల్పించింది అన్నాడు. ఓబీసీ క్రీమిలేయర్ను ఆరు లక్షల రూపాయల నుండి ఎనిమిది లక్షల రూపాయలకు పెంచింది, సైనిక్, నవోదయ, కేంద్రీయ విద్యాలయాలలో ఓబీసీ విద్యార్థులకు 27% రిజర్వేషన్లు అమలు చేసింది. ఓబీసీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్, ఆదాయ పరిమితిని పెంచి పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్లు అందజేస్తోంది మోడీ ప్రభుత్వం అన్నాడు. ఓబీసీ విద్యార్థుల కోసం జేఆర్ఎఫ్ స్థాయి జాతీయ ఫెలోషిప్ నెలకు రూ.31,000, ఎస్ఆర్ఎఫ్ స్థాయి వారికి నెలకు రూ.35,000 అందజేస్తోంది అని తెలియజేశాడు. విదేశీ చదువుల కోసం విద్య రుణాలు తీసుకునే ఓబీసీ విద్యార్థులకు వడ్డీ రాయితీని బీజేపీ ప్రభుత్వం క్రమబద్ధీకరించింది, నీట్లో ఓబీసీ విద్యార్థులకు 27% రిజర్వేషన్లు కల్పించింది అన్నాడు. కేవీఐసీని బలోపేతం చేసి ఓబీసీలకు శిక్షణనిచ్చి సమర్థవంతులుగా తీర్చిదిద్దడమే గాక అత్యంత విలువైన అత్యాధునిక పరికరాలను, యంత్రాలను ఉచితంగా అందజేస్తోంది.

అలాగే, ఓబీసీ వెంచర్ క్యాపిటల్ ఫండ్, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన, ఈపీఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన వంటి ప్రత్యేకమైన పథకాలు ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా 3500కు పైగా ఉన్న బీసీ కులాలలో ఒక్కొక్క రాష్ట్రంలో ఆయా బీసీ కులాలకు భిన్నమైన సమస్యలుంటాయని గుర్తించి 102 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఓబీసీల జాబితాను రూపొందించే హక్కును కేంద్రం ఆయా రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కల్పించింది. డబ్బులతో ప్రమేయం లేకుండా బడుగు, బలహీన వర్గాల వారికీ గ్రామ సర్పంచ్ స్థాయి మొదలుకొని ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థాయి వరకు బీజేపీ తమ పార్టీలో టికెట్లు ఇచ్చి నాయకులుగా తీర్చిదిద్దుతోంది. బడుగు, బలహీన వర్గాల వారికీ రాజ్యాంగబద్ధమైన పదవులనిచ్చి, నామినేటెడ్ పదవులనిచ్చి గౌరవిస్తోంది. దేశచరిత్రలోనే మొట్టమొదటిసారి అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూనే, 27 మంది ఓబీసీలకు కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించడమే గాక వారిలో ఐదుగురిని క్యాబినెట్ మంత్రులను చేయటం సమాజంలోని అన్నివర్గాలతో పాటు బీసీల పట్ల బీజేపీ ప్రత్యేక చిత్తశుద్ధికి నిదర్శనమైందని అన్నారు.భారతీయ జనతా పార్టీ పాలనలోనే బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందని బీసీలకు అధిక సీట్లు ఇచ్చిన ఘనత బీజేపీకే దక్కుతుందని అన్నారు. బీసీ లలో అన్ని వర్గాలకు చేయూతను ఇస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు, రాజకీయ అవకాశాలు నరేంద్ర మోదీ గారి పాలనలోనే సాధ్యం అయ్యిందని అన్నారు.గత ప్రభుత్వం మరియు ఈ ప్రస్తుత ప్రభుత్వం పాలనాలో పథకాలు ఉద్యోగాలు, అభివృద్ధి అంతా పేపర్లో ప్రచారానికే పరిమితం అయ్యిందని హేద్దేవా చేశారు. బీసీలకు అరకొర అవకాశాలు కల్పించి ఉన్నత వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత ఈ ప్రభుత్వాలకు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ సభ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్, వరంగల్ పార్లమెంట్ ప్రబారి డాక్టర్ వి మురళీధర్ గౌడ్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, పార్లమెంట్ ఓబీసీ మోర్చా ఇన్చార్జి వినయ్, బిజెపి నాయకులు డా. ఖాళీ ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, రత్నం సతీష్ షా, వంగాల సమ్మిరెడ్డి, వన్నాల వెంకట రమణ, రాష్ట్ర మరియు జిల్లాల ఓబిసి మోర్చ నాయకులు, జిల్లా పదాధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన సాంబయ్య పల్లి, మల్లన్న పల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన సాంబయ్య పల్లి ఉప సర్పంచ్ అనిల్,మల్లన్న పల్లికి చెందిన బండారి రవి, బండారి సంపత్**



చొప్పదండి/ కరీంనగర్ ,ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబయ్య పల్లె మాజీ ఉపసర్పంచ్ అనిల్, మల్లన్నపల్లె బీఆర్ఎస్ నాయకులు బండారి రవి, బండారి సంపత్ లు ఆదివారం రోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు.

# పోరిక బలరాం నాయక్ విజయం కోసం కాంగ్రెస్ శ్రేణులు సైనికులుగా పనిచేయాలి..

- దేశంలో మార్పు రావాలి అంటే అది కాంగ్రెస్తోనే సాధ్యం.
- బలరాం నాయక్ ని గెలిపించి, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అభ్యర్థిత్వాన్ని బలపరుద్దాం.
- మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 28 /అక్షరం న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం లో ఎన్నికల ప్రచార వాహనాలను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ గ్రంథాల చైర్మన్ బోగాల శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ జెండా ఊపి ప్రచార వాహనాలను ప్రారంభించారు. అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ ఆదివారం భద్రాచల నియోజకవర్గంలోని మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్త మార్కెట్ లోని ప్రతి వ్యాపారస్తునితో మమేకమవుతూ భద్రాచలం అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎన్నికల గుర్తు హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పంపించాలని ఆయన ప్రజలను కోరారు. బిజెపి పాలల్లో ఆస్తవ్యస్తమైన ప్రజా పాలనను గాడిలో పెట్టి,దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, బలరాం నాయక్ ని గెలిపించడం ద్వారా, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిత్వాన్ని బలపరచి బిజెపి పాలను అంతమొన్నించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, అన్నేం రామిరెడ్డి, ఎండి నవాబ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి, పట్టా కళ్యాణి, పద్మప్రియ, ఓంపోలు దేవకి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో వడ్ల దొంగలు సుమీ ?



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో వడ్ల దొంగలు పడుతున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి రాత్రి వేళల్లో ఎవరు లేని టైంలో తుక్కం వేసిన బస్తాలు అదేవిధంగా నింపిన బస్తాలు అదేవిధంగా కుప్ప పోసిన వడ్లను కూడా రాత్రి వేళలో దొంగిలిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి వడ్ల కొనుగోలు కేంద్రాలలో నైటు వాచ్మెన్ పెట్టకపోవడంతో ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయని రైతులు లబో డిపో అంటున్నారు కష్టపడి పండించిన పంట తీరా కొనుగోలు కేంద్రాన్ని తీసుకొస్తే ఇక్కడ కూడా కొంతమంది దుండగులు వడ్లను దొంగలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదే విధంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో సీసీ కెమెరాలు పెట్టి లైట్ వాచ్మెన్ పెట్టి వడ్లకు రక్షణగా నిలవాలని రైతును కోరుతున్నారు ఈ విషయంపై ఐకెపి ఏపిఎం లతా మంగేష్కర్ ని అక్షరం ప్రతినిధి చేరవాణిలో వివరణ అడగగా దానికి స్పందిస్తూ అలాంటి విషయాలు మాత్రం మా దృష్టికి రాలేదని ఒక రైతు మాత్రం సన్న రకం పోసుకోవడం జరిగిందని బస్తాలు మరియు కుప్పలు పోసిన వడ్లు పోవడం అనేది అవాస్తవం మని ఒకవేళ అలాంటిదేమైన జరిగితే తప్పకుండా విచారణ చేపట్టి అలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు

## పోరిక బలరాం నాయక్ ప్రచార రథం ప్రారంభించిన టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు పొదెం వీరయ్య



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్ : స్థానిక అంబేద్కర్ సెంటర్లోని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని అభ్యర్థిస్తూ ప్రచార రథాలను ప్రారంభించిన టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఎస్సీ సెల్ భద్రాద్రి జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్పొదెం వీరయ్య మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గుర్తు హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్రంలోనే కాకుండా కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని మనందరి ప్రియతమ నాయకుడు యువనేత రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేసే లక్ష్యం కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముందుకొచ్చి పార్టీ గెలుపుకై తమ వంతు బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వర్లు,టి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సుధీర్ కుమార్,బసవరాజు,శ్రీను, వరుణ్,అరుణ్, సాంబశివరావు, డిపో రమేష్,శ్రీకాంత్,అనిత్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు సరిత,జయ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుతున్న అల్లాడి పాల్ రాజ్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 28 /అక్షరం న్యూస్ : కొంతకాలం క్రితం కొత్త మార్కెట్ ఏరియాలో యాక్సిడెంట్ కారణం చేత రెండు కాళ్లు విరిగిన కొప్పుల తిరుపతమ్మకు మానవత దృక్పథంతో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్ నిరుపేద బాధ్యత కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు ఇచ్చి తన మానవత్వాన్ని మరోసారి నిరూపించుకున్నారు. గత కొంతకాలంగా అనేక ప్రజా సేవలో ఉంటూ ఆర్థిక సోమత లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు బాధ్యతగా ఆదుకుంటూ మానవ సేవలో ఎందరో మహనీయులు ఆదర్శంగా ఉంటున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ దళిత ప్రజా సంఘం అల్లాడి జయరాజు దళిత మహానాడు పొట్టి రవి ప్రజా సంక్షేమ సంఘం హరీష్ పడిశిరి శ్రీనివాసరావు వాడిసే నాగరాజు తెల్లం రాణి కూసిని శ్యాం సుందర్ బార్ల రామకృష్ణ కుసిని కార్తీక్ తద్దుతరులు పాల్గొన్నారు.



## ప్రతి వ్యక్తి జీవితానికి పునాది పాఠశాల విద్యే

### ఆహ్లాదకరంగా కొర్రాజులగుట్ట పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్ : ప్రతి వ్యక్తి జీవితానికి, ఉన్నతస్థాయికి ఎదిగేందుకు పాఠశాలలో నేర్చుకున్న విద్యా పునాదిగా నిలుస్తుందని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. భద్రాచలంలోని కొర్రాజులగుట్ట పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం భద్రాచలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సి.బాబురావు, ఐ. బాబురావు, కాంతారావు, వాణిదేవి, మేరిశ్రీ, పెద్దకుమారి, షరీఫ్లు మాట్లాడుతూ మేము చెప్పిన పాఠాలు నేర్చుకొని మళ్లీ 30 ఏళ్ల తరువాత మమ్మల్ని కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం మాకెంతో ఆనందంగా ఉందన్నారు. ఆనాటి తరం విద్యార్థులు మాతో కుటుంబ సభ్యుల్లా మెలిగేవారని ఇప్పటికీ వారితో మా అనుబంధం కొనసాగుతూనే ఉందని, దేశవిదేశాల్లో స్థిరపడ్డ వారందరూ సమయం వచ్చినప్పుడు మమమ్మల్ని కలిస్తూ వారి అనుభవాలను పంచుకుంటూ ఉ టారని అన్నారు. మీరు మీ పిల్లలకు కూడా విలువలతో, క్రమశిక్షణతో కూడిన విద్యనందించేందుకు నిరంతరం శ్రమించాలని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా శాలువతో సత్కరించడంతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్దుల కమిటీ సభ్యులు బండారు భాస్కర్, రెడ్డిమల్ల సురేష్, ఆచంట మాధవ్, కుసుమ సుభాష్, వెంకటరెడ్డి, రమేష్, రామారావు, కెజ్యారాణితో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## 2,62,500/- రూపాయల విలువ గల గంజాయి పట్టివేత



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 28 /అక్షరం న్యూస్ : ఐజి మరియు జిల్లా ఎస్పి మరియు భద్రాచలం ఏ.ఎస్.పి ఉత్తర్వుల మేరకు, భద్రాచలం, కూనవరం చెక్ పోస్ట్ వద్ద విజయ లక్ష్మి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది తమ విధులలో భాగంగా భద్రాచలం టౌన్ కూనవరం చెక్ పోస్ట్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా నెల్లూరు కు చెందిన సాంబయ్యపాలెం శ్యామ్, యాకసిరి జగదీష్ కుమార్ అను వ్యక్తులు బైక్ పైన గంజాయితో పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పట్టుకుని అతని యొక్క లగేజ్ బ్యాగును తనికీ చేయగా దాని యందు గంజాయి ఉన్నట్టుగా గుర్తించదం జరిగింది. వారి ఇద్దరు నెల్లూరుకు చెందినవారు. జల్సాలకు అలవాటు పడి డబ్బులు సులువుగా సంపాదించాలనీ సీలేరు నుండి సుమారు 10కిలోల500 గ్రామ్స్ గంజాయినీ, రవాణా చేస్తుండగా పట్టుకుని, బైక్, సెల్ఫోన్ తో పాటుగా స్వాధీనం చేసుకోవడం జరిగింది.పట్టుబడిన వారినీ రిమాండ్ కు తరలించడ%శీ% జరిగింది.యువత మత్తు పదార్థాలకు అలవాటయ్యి తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఎవరైనా మత్తు పదార్థాలను తీసుకొంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరుతున్నాం.

## బిఆర్ఎస్ పార్టీ కీ భారీ షాక్, కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు



లివరంగల్ జిల్లా/గీసుగొండ మండలం /అక్షరం న్యూస్ :మండలం కేంద్ర గ్రామనికి చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మహిళలు,కార్యకర్తలు గీసుగొండ గ్రామా కమిటీ ఆధ్వర్యంలో అదివారం హనుమకొండ లోని ఎమ్మెల్యే నివాసం లో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లు మరియు నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ లు , ఉపాధి అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ,మరియు ఆరోగ్య శ్రీ 10లక్షలు,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ త్వరలోనే ఇందిరామ్మా ఇండ్లు,2లక్షల రుణమాఫీ ఇతర హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుంది అని అన్నారు,కాంగ్రెస్ పార్టీ కి వోట్ వేయించి కాంగ్రెస్ పార్టీ ఓటు శాతం పెంచాలని పార్టీ లో చేరిన నాయకులకు,మహిళలకు,కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లను ప్రజల లోకి తీసుకెళ్ళి మన వరంగల్ పార్లిమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమురు రెడ్డి,గీసుగొండ గ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దౌడు ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ దౌడు భరత్, మరియు యూత్ అధ్యక్షులు అబిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## పొదెం వీరయ్య దంపతుల పెళ్లిరోజు వేడుకలు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 28 /అక్షరం న్యూస్ : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు పొదెం వీరయ్య శ్రీమతి పద్మ పెళ్లి రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు హాజరయ్యారు పొదెం వీరయ్య నీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వెంకట్రావు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వినీల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వర్లు,టి వెంకటేశ్వర్లు,బంధం శ్రీనివాస్, పూజారి సూర్యాచంద్రావు,అల్లాడి పాల్ రాజ్ ,యూత్ కాంగ్రెస్ దివిజన్ అధ్యక్షుడు సుధీర్ కుమార్, బసవరాజు,శ్రీను, నాయుడు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సరిత,జయ యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్,వరుణ్, సాంబశివరావు,డిపో రమేష్, శ్రీకాంత్,అనిత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్వీ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ బోజడ్ల దిలీప్...



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)

బిఆర్ఎస్వీ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ బోజడ్ల దిలీప్ శనివారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు అమలు చిత్తశుద్ధి లేకుండా చేస్తున్నారని దిలీప్ పేర్కొన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాలో మరింత అభివృద్ధి చేస్తారని వారి బాటలో నడిచేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరేమన్నారు .పార్టీ అభివృద్ధికి, ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో వక్కంతుల సాగర్, సురేందర్ రెడ్డి,కళ్యాణ్, ప్రశాంత్, శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి వంశీకి మాలెం మధు మద్దతు



జ్యోతి నగర్ ఏప్రిల్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

జాతీయ మాల మహానాడు సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు మాలెం మధు ఆధ్వర్యంలో ఆదివారం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద ని మర్యాద పూర్వకంగా కలిసి వారికి శాలువ కప్పి సత్కరించారు..అలాగే వారి కుమారుడు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కి వారి పూర్తి మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు.. గోదావరిఖని పట్టణంలో మాల సంఘానికి ప్రత్యేక భవనం లేనందున ప్రత్యేక భవనం కావాలని కోరడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించి భవన నిర్మాణానికి దోహదపడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మాలం మధు కార్పొరేషన్ అధ్యక్షులు పిట్టల వెంకటి కార్పోరేషన్ ప్రెసిడెంట్ మద్దెల శీను కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ నగేష్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ కొండ కుమార్ మరియు ఎరుకల లింగమూర్తి నూకల మొండయ్య నల్లి శంకర్ ఓదెలు దాసరి రమేష్ ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులు మురళి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి..





ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ నాయకులు, సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ల ముఖ్య అనుచరుడు కొండపల్లి మురళి జన్మదిన వేడుకలను ఆదివారం సత్తుపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు డాక్టర్ మట్టా దయానంద్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వారితో పాటు కల్లూరు మండల నాయకులు, భాగం ప్రభాకర్ రావు, భరత్,తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కల్లూరు మండల నాయకులు కార్యకర్తలు,, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయండి...ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



ఖమ్మ%శీ% /తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)

14 ఏళ్లు ఏకధాటిగా తెలంగాణా మహోద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల వాంఛ స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహానేత జిల్లాలో చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలని బీఆర్ఎస?మ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాటు సుపరిపాలన అందించి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశం మొత్తం మీద అగ్రస్థానంలో నిలిపిన పాలనాదక్షులని అన్నారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పాలకులు నెరవేర్చకపోవడం, తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నందున ప్రజలకు అండగా నిలిచేందుకు గాను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టారని వివరించారు.తన యాత్రలో భాగంగా మహనీయులు కేసీఆర్ ఈనెల 29,30 తేదీలలో ఖమ్మం, కొత్తగూడెం,జిల్లాలలో పర్యటిస్తారని ఎంపీ పేర్కొన్నారు.ఈనెల 29వతేదీ వరంగల్ నుంచి బయలుదేరి సాయంత్రం ఖమ్మం చేరుకుంటారని,కాల్వొడ్డు, మయూరి సెంటర్,వైరా రోడ్డు మీదుగా జేడ్పీ చౌరస్తా వరకు బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ రోడ్ షో నిర్వహించి ప్రసంగిస్తారని తెలిపారు.అటు తర్వాత ఖమ్మంలో రాత్రి బస చేసి 30తేదీ సాయంత్రం తల్లాడ, జూలూరుపాడుల మీదుగా కొత్తగూడెం చేరుకుని రోడ్ షో నిర్వహించి,ఆ రాత్రి అక్కడ బస చేసి, తెల్లారి ఇల్లందు మీదుగా మహబూబాబాద్ వెళతారని వివరించారు.పదేళ్ల పాటు రాష్ట్రానికి సుపరిపాలన అందించిన దార్శనికులు కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షోలకు పెద్ద సంఖ్యలో హాజరై దిగ్విజయం చేయాల్సిందిగా గులాబీ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు నామ విజ్ఞప్తి చేశారు.

## కేశవపట్నం ప్రీమియర్ లీగ్ షురూ!



శంకరపట్నం/ కరీంనగర్/ఏప్రిల్ 28(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం కేశవపట్నం జడ్పీహెచ్ఎస్ లో క్రీ.శే. ఆకుపత్తిని లక్ష్మీ-శంకరయ్య జ్ఞాపకార్థం కేశవపట్నం ప్రీమియర్ లీగ్ - 4 పోటీలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆకుపత్తిని విజయకుమార్ మాట్లాడుతూ.. క్రికెట్ తో యువతకు మానసిక ఉల్లాసంతో పాటు క్రీడాకారుల్లో వారి ప్రతిభను గుర్తించుటకు క్రికెట్ ప్రీమియర్ లీగ్ లు ఉపయోగపడతాయని తెలిపారు.గ్రామాల,మండలాల, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు చిన్ని ప్రయత్నమని,మనసారా కోరుకుంటున్నానని క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,విజయ్ కుమార్, సుధాకర్ టి షర్ట్స్ కప్స్ క్రీడాకారులకు అందించనున్నారు. ఈ ప్రీమియర్ లీగ్ లో ఏడు జట్లు పోటీ పడుతున్నాయి.

## అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శంకరపట్నం/ కరీంనగర్ / ఏప్రిల్ 28( అక్షరం న్యూస్)

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి.తను చదువుకునే రోజులు,చేసే అల్లరి,స్నేహితుల కోసం చేసే ఫైటింగులు,వారితో కలిసి ఆడిన ఆటలు,చిన్న చిన్న గ్యాంగ్లు,అవన్నీ ఓ మధురమైన క్షణాలు,మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 31 ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు.శంకరపట్నం మండలం మొలంగూర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాల1992-93 పూర్వ విద్యార్థులు.మొలంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ముప్పైఒకటవ ఏళ్ల తీపి జ్ఞాపకాలను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు.1992-93 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు దాదాపు 80 మంది హాజరై 31 ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు. చదువులు నేర్పిన ఉపాధ్యాయులు రామస్వామి,రామచంద్రం,రవీందర్,కృష్ణమూర్తి లకు సన్మానాలు చేసి ఘనంగా సత్కరించారు.ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు భోజనాలు చేశారు.

## బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారం





శంకరపట్నం/ కరీంనగర్/ఏప్రిల్ 28 ( అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం మొలంగూర్, కరీంపేట ఇప్పలపల్లి గ్రామాలలో కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కోసం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు వివరిస్తూ బిజెపి కి ఓటు బండి సంజయ్ ని లక్షకు పైగా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ కోమల ఆంజనేయులు,మండల ఇన్చార్జ్ దేవేందర్ యాదవ్, రాష్ట్ర నాయకులు, కొమరయ్య, దాసరపు నరేందర్,రాసమల్ల శ్రీనివాస్,గోపి కుమారస్వామి,మధు,గోపి శ్రీనివాస్,జగ్గారెడ్డి,కేతిరి మధుసూదన్ రెడ్డి,మేడిశెట్టి రాజేష్, శ్రీనివాస్,చంద్రమౌళి,పవన్,శివాజీ పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలో ప్రజలతో ఏకం కావాలి...





### కార్యకర్తల సమావేశాల్లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)

నాయకులు కార్యకర్తలు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రతి గడపగడపకు వెళ్లి తలుపు తట్టి ప్రజలను కలిసి వారితో మమేకమై కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి తన విజయానికి కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కార్యకర్తలను కోరారు.

ఆదివారం రాత్రి తల్లాడ ,కల్లూరు, చంద్రుగొండ మండలం తుంగారం లో జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాల్లో నామ పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త ఎక్కడివారక్కడ తమ గ్రామాల్లో పని చేయాలని అన్నారు. బూతు స్థాయిలో యూనిట్ గా చేసుకుని

తన విజయానికి కృషి చేయాలని చెప్పారు .ఖమ్మం జిల్లా ప్రజలు రెండుసార్లు ఆశీర్వదించి పార్లమెంటుకు పంపడంతో పెద్దఎత్తున అభివృద్ధి చేయడం జరిగింది అని చెప్పారు. మళ్లీ ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. పార్లమెంటుకు ఎక్కువ రోజులు హాజరై అధిక ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు సాధించి ఖమ్మం జిల్లా ప్రజల గౌరవాన్ని దేశస్థాయిలో ఇనుమడి%శీ% పజేశానని చెప్పారు. జిల్లాలో జాతీయ రహదారులు వెనక తన కృషి చాలా ఉందన్నారు. కేంద్ర మంత్రులకు లేఖలు రాయడం ,మాట్లాడటం, పార్లమెంట్ సాక్షిగా కొట్లాడి జిల్లాకు జాతీయ రహదారులు తీసుకురావడం జరిగిందని చెప్పారు .ప్రతి కార్యకర్త ఒక నామ గా భావించి క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు ఈ సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, రేగా కాంతారావు,సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పార్టీ ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు,



గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ.. వ్యక్తికి గాయాలు



శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 28( అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం కేశవపట్నం శ్రీ మందాకిని వైన్స్ ఎదురుగా రోజురోజుకీ మందుబాబుల తాకిడి సాయంత్రం పెరుగుతుంది. మందాకిని వైన్స్ ఎదురుగా ఇష్టానుసారంగా ద్విచక్ర వాహనాలను నిలపడంతో అంబాల్పూర్,కరీంపేట, ఇప్పలపల్లి,పాపయ్యపల్లి కేశవపట్నం లోపలికి గ్రామాలకు వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతుంది.పలుమార్లు మండల అధికారులకు విన్నవించుకున్న ఫలితం శూన్యంగా మారింది.ఆదివారం కేశవపట్నం నుండి వస్తున్న ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు.శ్రీ మందాకిని వైన్స్ దగ్గర ద్విచక్ర వాహనాలను నిలపడంతో పలుమార్లు ఈ స్థలంలో ప్రమాదాలు సంభవించడం జరుగుతుందని వాహనదారులు తెలిపారు.పార్లమెంటు ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ,పోలీస్ శాఖ అధికారుల వైఫల్యంతో వైన్ షాపుల ఎదుట వాహనాలు నిలపడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాహనదారులు,ప్రజలు విమర్శిస్తున్నారు. వైన్స్ ఎదుట వాహనాలు నిల్పకుండా జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వైన్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## న్యూట్రిషన్, హెల్తి ఫుడ్ పై అవగాహన



శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 26 ( అక్షరంన్యూస్ ) శంకరపట్నం మండలం తాడికల అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్రవంతి మాట్లాడుతూ ఫాస్ట్ గా లభించే ఫాస్ట్ ఫూడూన్ ఎక్కువ తీసుకోవద్దని వాటితో ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు న్యూట్రిషన్, హెల్త్ ఫుడ్ లకు తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇంట్లోనే హెల్తి ఫుడ్ తయారుచేసి పిల్లలతో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, ఏడబ్ల్యుటి శిరీష, ఆశాలు ,పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొలిమికుంట లో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**పాల్గొన్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్యాల మహేందర్**



చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని కొలిమికుంట గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గత నాలుగు రోజులు ప్రచారం నిర్వహించి గడపగడపకు వెళ్లి కొలిమిగుంట గ్రామములో ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్యాల మహేందర్,మాజీ ఉపసర్పంచ్ తిరుపతి,సత్తు నరసయ్య,మల్యాల నారాయణ,మోదంపల్లి రాజేందర్,ఇంచార్జ్ గుడిపాటి వెంకటరమణారెడ్డి,రైతు సమన్వయ సమితి గ్రామం అధ్యక్షులు సత్తు తిరుపతి, ఆవుల తిరుపతి,చుక్కల కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆస్తి కోసం కన్న తండ్రిపై పాశవిక దాడి.. రెండు నెలలు ఆస్పత్రిపాలై మృతి..

ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్ ) కన్న తల్లిదండ్రులు పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటారు. పిల్లలు ఎదిగినా కొద్ది సంతోషంతో మురిసిపోతుంటారు. అప్పు చేసైనా సరే అడిగినవన్నీ కొనిపెడుతారు. తాము పస్తులుండైనా సరే బిడ్డల కడుపు నింపుతారు. అంతచేసినా తల్లిదండ్రులు పిల్లల నుంచి ఏం కోరుకుంటారు..? బతుకడానికి బుక్కెడు బువ్వ..! ప్రేమగా పిలిచే అమ్మా.. నాన్నా అనే పిలుపు..! మనకు రెక్కలొచ్చేదాకా నానా కష్టాలు పడి పెంచి పోషించిన తల్లిదండ్రులకు ఆమాత్రం తిరిగివ్వలేమా..?కన్నవాళ్లకు బువ్వ పెట్టి, ప్రేమగా పలుకరించడం మాటేమోగానీ తమిళనాడులో ఓ కొడుకు మాత్రం కన్న తండ్రిపై పాశవికంగా దాడికి పాల్పడ్డాడు. ఆస్తి కోసం డిమాండ్ చేస్తూ.. సోపాలో కూర్చుని ఉన్న తండ్రి ముఖంపై ముష్టిఘాతాలు కురిపించాడు. ఆ తర్వాత వెనక్కి వెళ్లినట్టే వెళ్లి మళ్లీ వచ్చి పిడిగుద్దులు గుద్దాడు. అంతటితో ఆగక కాలితో ముఖంపై బలంగా తన్ని వెనక్కి వెళ్లాడు. దాంతో తండ్రి స్పృహతప్పి సోఫాలో ఒరిగిపోయాడు. అయినా మరోసారి దాడి చేస్తేందుకు వస్తుండగా ఓ వ్యక్తి అడ్డుకుని పక్కకు తీసుకెళ్లాడు.ఈ హృదయవిధారకమైన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కన్న తండ్రిపై పాశవికంగా దాడి చేసిన కొడుకుపై నెటిజన్‌లు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఇలాంటి కొడుకులను ఉరి తీయాలని డిమాండ్ చేస్తున్నారు. కింది వీడియోలో ఆ దాడి దృశ్యాలను మీరు కూడా చూడవచ్చు.దారుణం.. ఆస్తి కోసం తండ్రిని చావబాదిన కొడుకుకె. సంతోష్ (40) అనే వ్యక్తి ఆస్తి కోసం తన తండ్రి.. శ్రీ అమృత సాగో ఇండస్ట్రీస్ యజమాని ఎ. కులందైవేలు(63)పై దాడి చేశాడు. అయితే రెండు నెలలో నుండి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 18న గుండె పోటుతో మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుకాగా, పై వీడియోలో కొడుకు చేతిలో చావుదెబ్బలు తిన్న 63 ఏళ్ల వృద్ధుడి పేరు ఎ కులందైవేలు. ఆయన 'శ్రీ అమృత సాగో ఇండస్ట్రీస్' పేరుతో దాదాపు నాలుగు దశాబ్దాలుగా సాబుదనా వ్యాపారం చేస్తున్నాడు. ఆస్తిపాస్తులు బాగానే సంపాదించాడు. ఈ క్రమంలో తనకు ఆస్తి రాసివ్వాలంటూ కొడుకు సంతోష్ తండ్రితో నిత్యం గొడవపడుతున్నాడు. ఈ క్రమంలోనే గత ఫిబ్రవరి 16న ఆస్తి కోసం తండ్రితో గొడవపడి తీవ్రంగా కొట్టాడు.కొడుకు కొట్టిన దెబ్బలకు తాళలేక స్పృహ తప్పిన కులందైవేలును కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. రెండు నెలలుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గుండెపోటు రావడంతో ఏప్రిల్ 18న తుదిశ్వాస విడిచారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సంతోష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు ఇంట్లోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించగా ఈ పాశవిక దాడికి సంబంధంచిన వీడియో బయటపడింది.

# ఇంటింటికీ ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్, బీజేపీ

- **చొప్పదండి పట్టణం, మండలం లో ప్రచారం లో దూసుకుపోతున్న బీఆర్ఎస్, బీజేపీ పట్టణ, మండల నాయకులు**
- **ఇంటిటికీ ప్రచారం లో వెనుకబడ్డ కాంగ్రెస్ !**
- **అభ్యర్థి ఎంపిక ఆలస్యం కావటం తోనే ప్రచారం లో వెనుకంజ !**
- **ఇంకా మొదలు కాని కాంగ్రెస్ పార్టీ ప్రచారం!**
- **నామినేషన్ ప్రక్రియ ముగిసి మూడు రోజులు అయినా ఇంకా ప్రచారం మొదలు పెట్టని స్థానిక కాంగ్రెస్ నాయకులు!**
- **రాష్ట్ర ప్రభుత్వ పథకం లే గెలిపిస్థాయి అని అనుకుంటున్న స్థానిక నాయకత్వం?**





చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 28( అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం,మండలం లో ఎంపీ ఎన్నికల్లో పార్టీల ప్రచారం లో బీఆర్ఎస్, బీజేపీ ఇంటింటి ప్రచారం లో దూసుకుపోతున్నాయి. ఇప్పటికే చొప్పదండి కి బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎంపీ గత వారం రోజుల కిందట చొప్పదండి పట్టణం లోని వాకర్స్ ని కలిసినారు. అదేవిధంగా ఆదివారం రోజున కేటీఆర్ మీటింగ్ లో కూడా పాల్గొని తనను గెలిపించాలని ప్రజలను కోరారు.అంతే కాకుండా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కి మద్దతుగా గత పది రోజుల నుండే మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ కూడా చొప్పదండి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.చొప్పదండి పట్టణం తో పాటు మండలం లోని గ్రామాల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు ఇంటింటికి తిరుగుతూ తమ అభ్యర్థి గెలుపుకు ఎంతో కృషి చేటున్నారు.

అలాగే బీజేపీ ఎంపీ అభ్యర్థి అయిన ప్రస్తుత కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఇప్పటికే గత నెల రోజుల్లో చొప్పదండి కి రెండు సార్లు వచ్చి బీజేపీ కార్యకర్తల మీటింగ్ నిర్వహించటమే కాకుండా,ప్రచారం నిర్వహించటమే కాకుండా చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా పాదయాత్ర చేసి అంబేద్కర్ చౌరస్తా లో మీటింగ్ కూడా నిర్వహించాడు. అంతే కాకుండా గత అయిదు రోజుల క్రితం కూడా చొప్పదండి పట్టణం లోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన బీజేపీ పార్టీ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు, ఇతరులను దాదావు 150 మంది వరకు పార్టీ లో చేర్చుకుని పార్టీ లో జోష్ నింపారు. అలాగే ప్రజలతో మీటింగ్ లో పాల్గొన్నారు.

అదేవిదంగా చొప్పదండి పట్టణము లో పట్టణ అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి, ఇతర నాయకులు కూడా గత పది హేను రోజుల నుంచే ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తూ తమ నాయకుణ్ణి ఎంపీ గా గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మండలం లోని గ్రామాల్లో కూడా మండలం లోని బీజేపీ జిల్లా స్థాయి నాయకులు కూడా ఇంటింటికి తిరుగుతూ బీజేపీ కి ప్రచారం నిర్వహిస్తు తమ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు.అయితే చొప్పదండి పట్టణం లో, మండలం లోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇంకా ప్రచారం నిర్వహించటంలో వెనుకంజ లో వుంది. ప్రచారం కాంగ్రెస్ పార్టీ వెనుకబడటానికి ముఖ్య కారణం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎంపిక నామినేషన్ చివరి తేదీ వరకు ఉత?ంట గా ఉండటం, చివరి రోజుకు ఒకరోజు ముందు అభ్యర్తిని ప్రజటించటం కూడా ఒక కారణం అని చర్చించుకుంటున్నారు.

అయితే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావ్ నామినేషన్ వేసిన తర్వాత మొదలుగా వేములవాడ నియోజకవర్గం లోని మేడిపల్లి మండలం నుంచి ప్రచారం నిర్వహించటం, శనివారం రోజున చొప్పదండి నియోజకవర్గం లోని కొడిమ్యాల, గంగాదర, బోయిన్ పెల్లి మండలాల్లో ప్రచారం నిర్వహించటం,ఆయా ప్రచారం లలో ఎంపీ అభ్యర్తి తో పాటు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కూడా ప్రచారం లో పాల్గొన్నారు.

అయితే చొప్పదండి ఎమ్మెల్యే వివిధ మండలాల్లో ఎంపీ అభ్యర్థి తో ప్రచారం లో పాల్గొన్నప్పటికి స్థానిక నాయకులు చొప్పదండి పట్టణం, మండలం లో మాత్రం ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్టికి మద్దతుగా ఇంటింటి ప్రచారం మొదలు పెట్టలేదు. కేవలం పార్టీ ప్రచార వాహనాలు మాత్రం రోడ్లపై తిరుగుతున్నాయి, ప్రచారం చేస్తున్నాయి. ఎలాగూ తమది అధికార పార్టీ కాబట్టి ప్రభుత్వ పథకాలు ఇస్తున్నాము కాబట్టి, ప్రజలు తమకే ఓటు వేస్తారనే దీమా తో స్థానిక చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఉన్నట్టున్నారు అని ప్రజలు అనుకుంటున్నారు. బీఆర్ఎస్,బీజేపీ పార్టీ లు గత కొన్ని రోజుల క్రితమే ప్రచారం మొదలుపెట్టినప్పటికి, కాంగ్రెస్ పార్టీ మాత్రం నామినేషన్ ప్రక్రియ ముగిసి మూడు రోజులు అయినప్పటికి ఇంకా ప్రచారం మొదలు పట్టకపోవటం శోచనీయము.

# ఆర్సీబీకి మూడో విజయం

**జాక్స్ సూపర్ సెంచరీ.. కోహ్లీ ఫిఫ్టీ..**




పదిహేడో సీజన్‌లో తడబడిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(%=శీఝశ్రీ జష్ట్రుశ్రీశ్రీవఅస్త్రవతీం దీవఅస్త్రుశ్రీబతీబ%) ఘన విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్(%+బయిఝతీఞ్ ఎఞ్ఝంఅ%)ను వాళ్ల సొంతగడ్డపైనే 9 వికెట్లతో చిత్తు చేసింది. ఆకాశమే హద్దుగా ఆడిన ఆల్‌రౌండర్ విల్ జాక్స్(100 నాటౌట్) సెంచరీతో బెంగళూరును గెలిపించాడు. దాంతో, ఆర్సీబీ ఖాతాలో మూడో విక్టరీ చేరింది. రన్ మెషీన్ విరాట్ కోహ్లీ(70 నాటౌట్) సైతం హాఫ్ సెంచరీతో కదం తొక్కగా 200 పరుగుల లక్ష్యాన్ని15.5 ఓవర్లకే ఛేదించింది.


భారీ ఛేదనలో ఓపెనింగ్ జోడీ మళ్లీ విఫలమైంది. పవర్ ప్లేలోనే ఆర్సీబీ తొలి వికెట్ పడింది. ఓపెనర్ ఫాఫ్ డూప్లెసిస్(24) భారీ షాట్ ఆడి ఔటయ్యాడు. సాయి కిశోర్ ఓవర్లో బౌండరీ వద్ద విజయ్ శంకర్ చేతికి చిక్కాడు. దాంతో, 40 పరుగుల వద్ద ఆర్సీబీ తొలి వికెట్ కోల్పోయింది.

### బౌండరీల మోతతో..

డూప్లెసిస్ వెనుదిరిగాక ఫామ్‌లో ఉన్న విల్ జాక్స్ క్రీజులోకి వచ్చాడు. కోహ్లీ జతగా జాక్స్ ఓ రేంజ్‌లో ఆడాడు. అర్ధ శతకం తర్వాత గేర్ మార్చిన జాక్స్.. కోహ్లీని నాన్ స్ట్రయికింగ్‌కు పరిమితం చేశాడు. రెండో వికెట్‌కు 133 రన్స్ జోడించి గుజరాత్‌కు ఓటమి ఖాయం చేశాడు.రషీద్ ఖాన్ వేసిన 16వ ఓవర్లో జాక్స్ మరింత రెచ్చిపోయాడు. వరుసగా 6, 6, 4, 6, 6 బాదేసి శతకం పూర్తి చేసుకున్నాడు. దాంతో, ఆర్సీబీ 9 వికెట్లతో గెలుపొందింది.



## ఛేజింగ్‌లో అదే తడబాటు.. 'సన్‌రైజర్స్'కు వరుసగా రెండో ఓటమి



: పదిహేడో సీజన్‌లో అత్యధిక స్కోర్‌తో చరిత్ర తిరగరాసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ( %ా బ అ తీ ఱ ం వ తీ ం ఎఎవతీఝఝ%) ఛేజింగ్‌లో మరోసారి ఫెయిలయ్యింది. ఆర్సీబీపై 35 పరుగుల ఓటమిని ఓటమిని మర్చిపోక ముందు చెన్నై సూపర్ కింగ్స్ ( % జ ష్ట్ర వ అ అ ఖ ఱ ాబజూవతీ ఖఱఅస్త్రం%) చేతితో కంగుతిన్నది.సొంత మైదానంలో తుషార్ దేశ్‌పాండే(4/27), పథిరన (2/27)లు ఆరెంజ్ ఆర్మీ హిట్టర్లకు ముకుతాడు వేశారు. 213 పరగుల ఛేదనలో టాపార్డర్ చేతులెత్తేయగా.. సూపర్ కింగ్స్ 78 రన్స్ తేడాతో గెలిచింది. వరుసగా రెండు ఓటముల తర్వాత బ్యాటుతో, బంతితో అదరగొట్టిన చెన్నై ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవంగా ఉంచుకుంది.చెపాక్ స్టేడియంలో సీఎస్కే నిర్దేశించిన 213 పరుగుల ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆది నుంచి తడబడింది. రికార్డు ఫిఫ్టీలు బాదిన ఓపెనర్లు ఓపెనర్ ట్రావిస్ హెడ్(10), అభిషేక్ శర్మ(15) మరోసారి నిరాశపరచగా.. తుషార్ దేశ్‌పాండే వేసిన రెండో ఓవర్లో.. రెండు బంతుల్లో హెడ్, ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అన్మోల్‌ప్రీత్ సింగ్(0) ఔటయ్యారు. 21 పరుగులకే రెండు వికెట్లు పడినా.. ఓపెనర్ అభిషేక్, మర్క్‌రమ్(32)లు పట్టుదలగా ఆడారు.

## చిత్ర పరిశ్రమలో విషాదం.. ఉరి వేసుకొని నటి ఆత్మహత్య..!

ఎ భారతీయ చిత్ర పరిశ్రమలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. భోజ్‌పురి నటి అన్నపూర్ణ అలియాస్ అమృతా పాండే ఆత్మహత్యకు పాల్పడింది. బిహార్‌లోని జోగ్‌సర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తన అపార్ట్‌మెంట్‌లో ఆదివారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని, దర్యాప్తు ప్రారంభించారు.అయితే, ఆత్మహత్యకు ముందు రాసిన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టింది. ప్రస్తుతం ఈ స్టేటస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భోజ్‌పూర్ చిత్రాలతో పాటు పలు హిందీ సినిమాలు, వెబ్‌సిరీస్‌లు, టీవీషోల్లో పని చేసింది. అలాగే, పలు ప్రకటనల్లోనూ మెరిసింది. కొద్దిరోజులుగా కెరీర్‌పై ఆందోళనతో డిప్రెషన్‌లోకి వెళ్లింది. ఈ క్రమంలోనే చికిత్స పొందుతుందని కుటుంబీకులు తెలిపారు. అవకాశాలు రాకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లుగా కుటుంబీకులు పేర్కొన్నారు.2022లో ముంబయిలో నివసించే ఛత్తీస్‌గఢ్ బిలాస్‌పూర్‌కు చెందిన చంద్రమణి ఝుంగద్‌తో వివాహమైంది. ఆయన యానిమేషన్ ఇంజినీర్. అమృతా డిప్రెషన్‌లో ఉండగానే.. వెబ్‌సిరీస్ 'ప్రతిశోద్'లో నటించగా.. విడుదలైంది. ఆత్మహత్యపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యులతో మాట్లాడగా.. మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో అమృతపాండే సోదరి తన గదిలోకి వెళ్లినట్లు తెలిపారు. ఆ తర్వాత అమృతా ఉరివేసుకొని కనిపించిందని ఆమె సోదరి తెలిపింది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- 45 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలుముల్కనూర్ ఎస్సై సాయిబాబు**




**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):** భీమదేవరపల్లి మండలంలో తీవ్రమైన వడగాలులతో పాటు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయి లో 45 డిగ్రీలకు చేరుకునే ప్రమాదం ఉన్నదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు అవసరమైతే తప్ప ఎండలో బయటకు వెళ్లొద్దని అన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా కనీసం ప్రతి ఒక్కరూ ఐదు లీటర్ల మంచి నీటిని తాగాలని సూచించారు. చిన్నారులు ఎండలో ఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని కనిపెట్టుకుని ఉండాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారి శరీరాన్ని చల్లటి తడిగుడ్డతో శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే తక్కువ స్థాయికి వచ్చే వరకూ తుడుస్తూ ఉండాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు.

## నేషనల్ ఎలిజిబిలటీ టెస్ట్ (నెట్) కు దరఖాస్తు చేసుకోండి



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.28/ అక్షరం న్యూస్ :** యూనివర్సిటీ లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్ట్ లకు మరియు పీహెచ్.డీ లలో ప్రవేశాల కొరకు యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్-2024)కు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో కోరారు. అరబ్ కల్చర్ అండ్ ఇస్లామిక్ స్టడీస్ , అరబిక్, కామర్స్, ఇంగ్లీష్, ఎకనామిక్స్, జియోగ్రఫీ, సైకాలజీ, కంప్యూటర్ సైన్స్, లా వంటి తదితర సబ్జెక్ట్ లలో పరీక్ష నిర్వహించ బడుతుందని, మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో 55శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు, ఓబీసీ, యస్.సీ, యస్. టీ, దివ్యాంగులు , థర్డ్ జెండర్ కేటగిరీ వారు 50శాతం మార్కులు పొందిన వారు ఈ " నెట్ " పరీక్ష రాయడానికి అర్హులని పేర్కొన్నారు. అర్హతలు, ఆసక్తి కలిగిన అభ్యర్థులు మే 10 తేదీ లోపు తమ వివరాలను https://ugcnet.nta.ac.in అనే వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మంతటి గ్రామంలో పోలీసు ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా పోలీసు ఎస్పీ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ మండలం మంతటి గ్రామం లో 90 మంది పోలీస్ సిబ్బంది తో పకడ్బందీగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ జిల్లా అడిషనల్ ఎస్పి సిహెచ్ రామేశ్వర్ నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా డిఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాదాపుగా 90 మంది పోలీస్ సిబ్బంది తో 10 టీమ్స్ గా ఏర్పడి నాగర్ కర్నూలు జిల్లా మంతటి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని అధికారులు తెలియజేశారు గ్రామంలో మూడు చెక్పోస్టులు పెట్టి సరైన పత్రాలు లేని 38 టూ వీలర్స్ 05 ఆటోలు , 8.5 లీటర్లు లిక్కర్ మరియు కొంత ఇతరత్రా ఇంటి సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎడిడిఎల్ఎస్పి సిహెచ్ రామేశ్వర్ తెలిపారు , ఈ స్వాధీనం చేసుకున్న వెహికల్ , ఇంటి సామాగ్రి కి సరైన పత్రాలు తీసుకొని వచ్చి వాళ్ల వెహికల్ మరియు వస్తువులను తీసుకెళ్లాల్సిందిగా జిల్లా ఎడిడిఎల్ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ మంతటి గ్రామ ప్రజలకు తెలియజేశారు, అలాగే పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా గ్రామంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కూడా భద్రత కల్పిస్తామని తెలియజేశారు , ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ , 03 సీఐ లు ,10 మంది ఎస్ఐ లు ,75 మంది పోలీస్ సిబ్బంది తో పాటు గ్రామ ప్రజలు దాదాపుగా 200 మంది ఉన్నారు. .

## బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



**జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఏప్రిల్ 28 :** మండలంలోని వెల్ది గ్రామంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు 144 పోలింగ్ బూత్ లో రజిని గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించాలని కోరుతూ ఆదివారంగడప గడపన ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలు అమలు చేయలేదు అదే విధంగా రైతులు పండించిన వరి పంటకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర 2200 రూపాయలకు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల బోనసు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదు. అదే విధంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 ఇస్తామని చెప్పి అమలు చేయలేదు మత ప్రాదికంగా ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంటే కాంగ్రెస్ పార్టీ వాళ్లు భారతీయ జనతా పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ వాళ్లు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారు 60 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించి కులాల మధ్య మతాల మధ్యల చిచ్చుపెట్టి పరిపాలించిన వ్యవస్థ వారిది ఇప్పటికైనా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కాంగ్రెస్ వాళ్లు ఓటేయమని అడిగితే గ్రామాల్లో ఉన్న ప్రజలు నిలదీయాలని కోరినారు ఆరూరి రమేష్ ఎంపీగా గెలిపిస్తే ఉమ్మడి వరంగల్ జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాల వేణు కుమార్, భాస్కర్, నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యం

**- కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):** కరీంనగర్ ఎంపిగా హుస్నాబాద్ నియోజకవర్గంలో బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యమని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అరోపించారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ పై బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ స్థాయి మరిచి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, నియోజకవర్గంలో జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నారని అన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి వివిధ సంఘాలకు చెందిన నాయకులు ఉద్యమాలు చేస్తుంటే జాయింట్ యాక్షన్ కాంగ్రెస్ అనడం ఏంటని ప్రశ్నించారు. బిజెపి నాయకులు దేవుడి పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని, రాముడు అందరివాడని గుర్తుంచుకోవాలన్నారు. స్థాయి మరిచి విమర్శలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల మురళి, గజ్జల రమేష్, కుమారస్వామి, అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదు






**- బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరిక కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి**

**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 28 అక్షరం న్యూస్:** డివిజన్ లోని నల్లబెల్లి మండల కేంద్రంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్, నల్లబెల్లి మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రాలేమని తెలిసిన బీజేపీ, ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతూ జైల్లో పెడుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో దేశంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి కాంగ్రెస్ పార్టీ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. జీఎస్టీ తీసుకువచ్చి రూ.54 లక్షల కోట్లను పేదల నుంచి వసూలు చేశారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలు పదేళ్లలో కూడా నెరవేరలేదన్నారు. జన్ ధన్ ఖాతాలో 15 లక్షలు వేశారా ఒక్క సారి ప్రజలు ఆలోచన చెయ్యాలి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చెయ్యడమే మన లక్ష్యమని కాంగ్రెస్ నేతలకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు.బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేశామన్నారు. బీఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేశారని విమర్శించారు.రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు 10 లక్షల జీవిత భీమా ఇస్తామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారుద.

# బిఆర్ఎస్ మునిగిపోయిన పడవ, కాంగ్రెస్ వలసవాదులు





**-బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్**

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ మునిగిపోయిన పడవ అని, బి ఆర్ ఎస్ ఓటు వేస్తే ఆ ఓటు డ్రైనేజిలో వేసుకున్నట్లేనని,ఇక పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ వలసవాదుల కుటుంబ పాలన చేస్తున్న కాంగ్రెస్ కు ఓటు వేస్తే చెత్త కుప్పలో వేసుకున్నట్లే అదే బిజెపి ప్రభుత్వం భారత దేశాన్ని కాపాడే నరేంద్ర మోదీ కి ఓటు వేసి మన జాతిని కపడుకోవడమే కాకుండా మన దేశం అభివృద్ధి చెందాలంటే బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పెద్దపల్లి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. వెల్గటూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి ప్రచారాన్నినిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి ప్రాంత పరిధిలో కాంగ్రెస్ కుటుంబ పాలన మరియు వలసవాదుల పాలన పోవాలంటే బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆ ఓటు చెత్తకుప్పలోకి వెళ్లినట్లేనని అదేవిధంగా 10 సంవత్సరాల పాలన చేసిన బి ఆర్ ఎస్ లక్షల కోట్లు దోపిడీ చేసిన పార్టీకి ఓటు వేస్తే ఆ ఓటు డ్రైనేజీలో వేసినట్టేనని, అదే బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేస్తే మన జాతిని కాపాడుకోవడమే కాకుండా మన భారతదేశం పెద్ద ఎత్తున అభివృద్ధి పథంలో నిలుస్తోందని మన హిందుత్వాన్ని కాపాడుకోవాలంటే అది నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్లే సాధ్యమవుతుందని ప్రజలు ఆలోచించి దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్నిమరొక్కసారి గెలిపించాలని ఈ ప్రాంత వాసిగా ఇక్కడ అందరి మనసుల్లో కలిసిమెలిసి ఉన్న నాకు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నన్ను గెలిపిస్తే ప్రధానమంత్రిని గెలిపించినట్లేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు జనార్దన్, మరియు పెద్దయెత్తున కార్యకర్తలు, నాయకులు ,ప్రజలు పాల్గొన్నారు.

# రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి**



**నల్గొండ/అడవిదేవులపల్లి/ ఏప్రిల్ 28 /అక్షరం టౌన్ న్యూస్:** గత అసెంబ్లీ ఎన్నికలలో కెసిఆర్ నియంత పాలనకు అంతం పలికిన విధంగానే ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలలో మోడీ పాలనకు చరమగీతం పాడాలని నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు ఆదివారం అడవిదేవులపల్లి దామరచర్ల మండలాలలో మాజీ కాంగ్రెస్ శాసనసభ పక్ష నాయకుడు కుందూరు జానారెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ తో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ప్రముఖుల వారసత్వాన్ని నిలబెడతానని నియోజకవర్గ సమస్యలు పార్లమెంటు లో ప్రస్తావించి జిల్లా మంత్రుల ఎమ్మెల్యేల సహకారంతో నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు భారతదేశ ప్రజాస్వామ్యం మునుపేన్నడు లేనంత ప్రమాదంలో పడిందని నిరుద్యోగం పేదరికం అధిక ధరల పెరుగుదలకు కారణమైన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజా సంక్షేమ పాలన కొరకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రఘువీర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టినదని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు అభివృద్ధి ప్రదాత కుందూరు జానారెడ్డి నాలుగు దశాబ్దాలుగా నల్గొండ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు సుదీర్ఘకాలం క్యాబినెట్ మంత్రిగా జానారెడ్డి జిల్లాను రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గత 15 సంవత్సరాలుగా జానారెడ్డి అడుగుజాడల్లో ప్రజాక్షేత్రంలో నిలిచిన నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. రఘువీర్ రెడ్డి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ కోరారు కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి రఘువీర్ రెడ్డి కృషి చేస్తారని ఆయన తెలిపారు కార్యక్రమంలో స్కైలాబ్ నాయక్ పొదిల శ్రీనివాస్ ఎంపీపీ నందిని రవితేజ కూరాకుల చిన్నరామయ్య కూరాకుల మంగమ్మ , కూరాకుల గోపీనాథ్ సర్పంచ్ లు బంటు కిరణ్ చల్లా అంజిరెడ్డి అడవిదేవులపల్లి దామరచర్ల మండల పార్టీ అధ్యక్షులు బాలు నాయక్ గాజునివాస్ గాలం వెంకన్న యాదవ్ ఘని జీడయ్య యాదవ్ కందుల నరసింహారెడ్డి బండి నాగేశ్వరరావు బండి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ముసలమడుగు గ్రామంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...






**ఖమ్మం/వైరా ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండలం ముసలమడుగు గ్రామంలో స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ చింత నిప్పు రాంబాబు శ్రీకృష్ణ ఎమర్జెన్సీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని శ్రీ కృష్ణ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కళ్యాణపు రమేష్ చింత నిప్పు రాంబాబు పలువురు వైద్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాల ద్వారా ఉచిత వైద్యం అందించటమే తమ లక్ష్యమని అన్నారు వేసవికాలంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని కోరారు గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని కోరారు ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించడం ఆనందంగా ఉందని అన్నారు. వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు వైద్య చికిత్సలు అందించి హాస్పిటల్ యాజమాన్యం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణపు రమేష్, డాక్టర్ దుర్గా సురేష్, డాక్టర్ కిరణ్, డాక్టర్ అగ్ని విష్ణు, డాక్టర్ కె.కిషోర్ కుమార్ రెడ్డి, డాక్టర్ జి.ప్రేమ్ కుమార్, డాక్టర్ కవిత, డాక్టర్ ముకుంద, స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ చింత నిప్పు రాంబాబు, ఓరుగంటి పరమేశ్వర్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నేత సామల మృతి



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు సామల మల్లేశం ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్న సామల మల్లేశం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత 40 సంవత్సరముల నుండి చేనేత, పవర్ లూమ్, బీడీ కార్మికుల స్థలాల కొరకు భూ పోరాటాల కొరకు కార్మిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. గత సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు చెన్నమనేని రాజేశ్వరరావు తో కలసి సామల మల్లేశం సిరిసిల్ల లోని రాయిని చెరువు బద్దం ఎల్లారెడ్డి నగర్ లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ పక్షాన పోరాడి ఇండ్ల స్థలాలను సాధించడంలో సఫలీకృతమయ్యారు. సామల మల్లేశం ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా పనిచేశారు. మల్లేశం మృతి పట్ల సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, సిపిఐ నాయకులు, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్థివ దేహం మీద పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ) ఏప్రిల్ 28:** రఘునాథపల్లి మండలంలో ని గబ్బేట గ్రామంలోని హైస్కూల్ 2011బి 2012పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. 2010-11 గబ్బెట 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు 13 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఆదివారం కలుసుకొని ఒకరినొకరు వారి బాల్యంలో చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా ఆట పాటలతో సందడిగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సత్యనారాయణ, మహేందర్, అలిపాష, యూసఫ్, పాషా, రాజు, రమేష్, విద్యార్థులు రంగు రాంబాబు, సోనబోయిన నాగరాజు, చిక్కుడు సమయ్య, తలపల్లి మహేష్, రాజశేఖర్, చందు, అనిల్, రాణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్




**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇటీవల మృతిచెందిన మాజేటి లక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, టి పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు, మార్క్ ఫైడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ,వైశ్య రత్న , వెంపటి రంగారావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్ , బోళ్ల గంగారావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు .

## గుత్తికొండ వీరబాబును సన్మానించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమితులైన గుత్తికొండ వీరబాబును వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర మిఠాయిలు తినిపించి సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో ఎస్సీలకు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సాయం రఘురాం రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, వైరా నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కోఆర్డినేటర్. రామిరెడ్డి గోపాల్ రెడ్డి, కట్ల సంతోష్,వెంపటి రంగారావు,కంభంపాటి సత్యనారాయణ, కట్ల సాయి, అంబటిపూడి రామకృష్ణ,అంబటిపూడి నాగరాజు, పాగోలు హరీష్,యామల కిరణ్, గుత్తికొండ వినోద్, అంబర్లపూడి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాచిలర్ డెంటల్ సర్జరీ విద్యార్థులకు సెలవులు ప్రకటించాలి



**ఓదెల/. పెద్దపల్లి ఏప్రిల్28 (అక్షరం న్యూస్):** ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని బ్యాచిలర్ డెంటల్ సర్జరీ విద్యార్థులకు సెలవు ప్రకటించాలని తెలంగాణ డెంటల్ సర్జరీ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని మణిదీప్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఒక లేఖను విడుదల చేశారు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కాళోజి నారాయణరావు యూనివర్సిటీ మే నెల డెంటల్ వైద్య విద్యార్థులకు సెలవులు ప్రకటించాలని ఆదివారం రోజు యూనివర్సిటీకి లేఖ రాశామని తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని దానికి అనుగుణంగా ఒకటి రెండు మూడు సంవత్సరాల విద్యార్థులకు సెలవులు ప్రకటించాలని నాలుగో సంవత్సరం విద్యార్థులకు సేఫ్టీ ల వారీగా దంత కళాశాల నిర్వహించాలని కోరారు విద్యార్థులు ఎండకు అవస్థలు పడుతున్నారని మే నెల ప్రకటించాలని కోరారు అయితే మే 13 నుంచి సెలవులు ఇస్తే ఒకటి నుంచి 13 వరకు మధ్యాహ్నం ఒకటి వరకు కళాశాల నిర్వహించాలని తెలంగాణ డెంటల్ సర్జరీ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని మణిదీప్ లేఖలో పేర్కొన్నారు.

## ఓంకార్ ఆశ్రమంలో గరుకు స్తంభం స్థాపన



**మెదక్/ బ్యూరో/ ఏప్రిల్/ 28/ (అక్షరం న్యూస్):** హత్నూర మండల్ సిరిపురం ఓంకారాశ్రమంలో గరుకు స్తంభం స్థాపించడం దేవదాస్ స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో స్వామీజీలు మరియు భక్తులు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# కాంగ్రెస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలి

**- మాజీ మంత్రి కేటీఆర్**




**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ బూత్ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కేటీఆర్ హాజరై మాట్లాడుతూ...... బిజేపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ఐదేండ్లు ఎంపీగా గెలిచి మతాల మధ్య చిచ్చు పెట్టి యువకుల నెత్తినిండా విషం నింపాడే కాని ప్రజలకు చేసిందేమిలేదని, ఎంపీ అనే వ్యక్తి జిల్లా పరిషత్ సమావేశానికి హాజరు కావాలని కానీ బండి సంజయ్ గెలిచిన ఐదేండ్లలో ఒక్క జిల్లా పరిషత్ సమావేశానికి కూడా హాజరు కాలేదని,జిల్లా పరిషత్ సమావేశానికి హాజరుకాని ఎంపి ఎవరైనా ఉన్నారంటే అది బండి సంజయ్ అని అన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం, ఈడీలను, సీబిఐ లను ఇష్టమొచ్చినట్టు వాడుకుని ప్రత్యర్థుల పై దాడులు చేయడం బెదిరించడం తప్ప నరేంద్రమోడీ ప్రభుత్వం పదేండ్లలో చేసిందేమీ లేదని అన్నారు.బిజేపికి ఓటేస్తే మోటర్లకు మీటర్లు పెట్టడం ఖాయమని కేసిఆర్ ఉన్నన్ని రోజులూ ఆపాడని రేవంత్ రెడ్డికి అంత దుమ్ము ఉండదని రేవంత్ రెడ్డి పై కేసులు ఉన్నాయని బెదిరిస్తే బయపడుతాడని బిజేపికీ ఓటేస్తే మోటర్లకు మీటర్లు పెట్టి రైతాంగాన్ని ఆగం చేస్తారని ప్రజలకు తెలియజేయాలని కోరారు. అసలు రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ వైపు ఉన్నడో, నరేంద్రమోడీ వైపు ఉన్నడో అర్థంకావడంలేదని ప్రజలు రేవంత్ రెడ్డి మాటలు గుర్తించాలని కోరారు.ఇక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసే పరిస్థితి లేదని ఎట్లాగు ఓట్లు పడయని ఆలోచించి డమ్మీ అభ్యర్థులను బరిలో నిలిపారని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పార్టీ కండువా లేకుండా అల్గునూర్ చౌరస్తాలో నిలబెడితే ఎవరు గుర్తుపట్టరని ఎవరో బస్సు కోసం నిలుచున్నాడని ప్రజలు అనుకుంటారని ఎద్దేవా చేశారు. ప్రజలకు పరిచయం ఉన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని ప్రక్కన పెట్టి ప్రజలకు ముఖపరిచయం లేని వ్యక్తిని అభ్యర్థిగా ఎంపిక చేశారని ఈ కాంగ్రెస్ పార్టీ ఆంతర్యం ఏమిటో అని అన్నారు. ఎన్నికల్లో బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు ఖాయమని భావించి రేవంత్ రెడ్డి,బండి సంజయ్ ఇద్దరి అవగాహనలో బండి సంజయ్ కి ఓట్లు పడుతయనే చిల్లర ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని కావున కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థి గురించి ఊరూరా చెప్పి కాంగ్రెస్ పార్టీకీ డిపాజిట్ కూడా రాకాండా చేసే బాధ్యత ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, కరీంనగర్ జెడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, జెడ్పీటీసీ లు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్,సిద్దం వేణు, తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనితా-దేవేందర్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఆర్ఎస్ మండలాధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం





**- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య**

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 28 :** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు,మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బండి కుమార్ మనుమరాలు సారీ ఫంక్షన్ మండల కేంద్రంలోని ఎల్బీబీ ఫంక్షన్ హాల్లో జరగగా ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, మరోసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపిస్తే ప్రజలు మోసపోతారనిఅన్నారు, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిడాక్టర్ సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల కుమార్ గౌడ్,జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యురాలు ధోనికెల రమాదేవి, జనగామ ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ యాకయ్య,కోళ్ల సురేష్, ముప్పిడి సాంబ, పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆఫీసుకు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాక...







**- ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయానికి కృషి చేస్తాం...నున్నా**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామసహాయం రఘురాంరెడ్డి ఆదివారం ఉదయం సిపిఎం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంకు విచ్చేశారు. ఆయనకు సిపిఎం నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగస్వామిగా వున్న సిపిఎం పార్టీ ఖమ్మం పార్లమెంట్లో తన విజయానికి మద్దతు ఇవ్వవల్సిందిగా జిల్లా నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గత 10 సం.లుగా నియంతృత్వ పరిపాలన సాగిస్తూ దళితులు, మైనార్టీలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థుల హక్కులను కాలరాస్తూ, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు పరుస్తోందన్నారు. మొదటి, రెండవ దశ పోలింగ్లో ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతతో ఖంగుతిన్న బిజెపి నాయకులు దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్ మేనిఫెస్టోపై అక్కసు వెళ్ళగక్కుతున్నారని, మహిళల పుస్తెలతాళ్ళను, ప్రజల ఆస్తులను లాక్కొని ముస్లింలకు పంచుతారని తమ పార్టీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. తనకు ఖమ్మం జిల్లా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, తాను గెలిస్తే జిల్లా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపిని ఓడిరచేందుకు ఏర్పడిన "ఇండియా" కూటమిలో సిపిఎం ప్రధాన భాగస్వామి అని, అందులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. కేంద్రంలోని బిజెపి పరిపాలనలో దేశంలో నిరుద్యోగం 47 ఏళ్ళ గరిష్ట స్థాయికి చేరుకుందని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ప్రజల ఆదాయం బాగా తగ్గిపోయి, ఖర్చులు పెరిగిపోయి బ్రతుకు దినదిన గండంలాగా మారిందని అన్నారు. ప్రభుత్వం కేవలం కార్పొరేట్లకు అనుకూలంగా మాత్రమే పరిపాలన సాగిస్తుందని అన్నారు. ఎలక్టొరల్ బాండ్ల రూపంలో కోట్ల రూపాయలు సేకరించి, అలా సేకరించిన అక్రమ సంపాదనతో రాష్ట్రాల్లో ఏర్పడిన ప్రభుత్వాలను అస్థిరపరచి కూలగొడుతోందని, ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలను అక్రమ కేసులతో అరెస్టులు చేస్తున్నదని విమర్శించారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చివేసి మనుస్మృతినే రాజ్యాంగంగా ప్రకటించే ప్రమాదం ఉందని అన్నారు. ఇదే జరిగితే దేశంలో ఎవరికీ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఉండవని, స్వాతంత్రానికి పూర్వం వున్న పరిస్థితులు దేశంలో ఏర్పడతాయని అన్నారు. నేడున్న పరిస్థితుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడం అత్యంత ఆవశ్యకమని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, తుమ్మల యుగంధర్, జావీద్, మిక్కిలినేని నరేంద్ర, చావా నారాయణరావు, సైదాబాబు, బేబీ స్వర్ణకుమారి, సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, వై. విక్రం, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, బండారు రమేష్, ఆర్. ప్రకాష్, దొంగల తిరుపతిరావు, డాక్టర్ భారవి, నంద్ర ప్రసాద్, వజినేపల్లి శ్రీనివాసరావు, బండారు యాకయ్య, వెల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్‌లో భద్రాద్రి జిల్లాకు 7 పతకాలు





**- వర్సరాజును అభినందించిన రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. సారంగపాణి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్వర్యంలో సూర్యపేట , ఎస్ వి ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ , లో ఈ నెల 27 వ తేదీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర మిడిల్ %డ% లాంగ్ డిస్టన్స్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో బద్రాద్రి జిల్లా అథ్లెట్లు 7 పతకాలు గేలుపొందారని ఇందులో 1 బంగారు పతకం , 2 రజిత పతకాలు 4 కాంశ్య పతకాలు గేలుపొందారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె .మహిధర్ తెలిపారు. భద్రాచలం కు చెందిన వర్స రాజు ,400 మీటర్ల పరుగుపందెం లో బంగారు పతకం ,కొత్తగుడెం కు చెందిన ఎం.ఇందు 2000 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం ,పాల్వంచ కు చెందిన సిహెచ్ .వినయ్ ,800 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం ,కొత్తగుడెం కు చెందిన ఎం .సంగీత 400 మీటర్ల పరుగుపందెం లో కాంస్యపతకం,ఎం.అఖిల్ , 2000 మీటర్ల పరుగుపందెం లో కాంస్యపతకం ,పాల్వంచ కు చెందిన డి .లోకేశ్ ,100 మీటర్ల పరుగుపందెం లో కాంస్యపతకం ,పి .మనోజ్ కుమార్ ,100 మీటర్ల పరుగుపందెం లో కాంస్యపతాకం గేలుపొందారని ,ఈ సందర్భముగా క్రీడాకారులను మరియు కోచ్ లు పి .నాగేందర్ ,ఎం.నరేశ్ ,శివ ల ను జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి , రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.సారంగపాణి , భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ జివికె మనోహర్ రావు , అద్యక్షులు గొట్టపు రాధాకృష్ణ , జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాసపల్లి రాజెందర్ ప్రసాద లు అభినందించారు.

# మహిళలపై విషపూరిత ప్రచారంను తిప్పికొట్టాలి..






**- ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ,పి డి ఎస్ యు ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమాల్లో మహిళలపై దాడులు విద్యార్థుల పాత్రపై సదస్సు...**

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)మహిళా సాధికారత కోసం కృషి చేయాల్సినటువంటి పాలకులు మహిళలపై విషపూరిత ప్రచారం చేస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకున్నటువంటి దాఖలాలు లేవని ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ అన్నారు.స్థానిక ఖమ్మం నగరంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమాలలో మహిళలపై దాడులు విద్యార్థుల పాత్ర అనే అంశంపై పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో వారు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు.సోషల్ మీడియా, సినిమాలు, నేడు మహిళలను అవమానకరంగా చిత్రీకరించిన పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నేడు ప్రజాస్వామిక వాదుల మీద, మహిళా జర్నలిస్టుల మీద, మహిళా సాధికారత కోసం ప్రశ్నించే మహిళల మీద, దాడులు చేస్తున్న ఆకతాయిలపై చర్యలు తీసుకునే పరిస్థితి లేదని వారు విమర్శించారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం పాటుపడతామన్న పాలకులు నేడు ఆ వైపుగా అడుగులు వేయకపోవడం వల్ల నేడు మహిళలపై విషపూరిత ప్రచారం, దాడులు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధిలో సగభాగమైన మహిళలు అనేక అవమానాలను అడ్డంకులను దాటుకుని దీటుగా కృషి చేస్తున్నారు. నేటి కార్పొరేట్ సమాజంలో విద్యార్థినిలు దేశ అభివృద్ధి కోసం అనేక ఆటంకాలు దాటుకొని పురుషులతో సమానంగా దూసుకెళ్తున్న స్థితి నేడు ఉంది. అలాంటి మహిళలకు నేడు దేశంలో సమాన అవకాశాలు, గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం లేక పోవడం దారుణం అన్నారు.విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి. తమపై జరుగుతున్నటువంటి దాడులకు దీటుగా చైతన్యంతో సమాధానం ఇవ్వాలాన్నారు.పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో నినాదాలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా అమలుచేయాలన్నారు.

పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు ప్రతాపనేని.శోభ మాట్లాడుతూ విద్యార్థినిలపై నేడు అనేక ఆకృత్యాలు వీధి నుంచి పాఠశాలలో యూనివర్సిటీలలో అనేకం జరుగుతున్నాయి. చిన్నారి నుండి పండు ముసలమ్మ వరకు ప్రతి రోజు జరుగుతున్నటువంటి దాడులు హింసకు వ్యతిరేకంగా విద్యార్థినిలు పోరాడాలన్నారు. మహిళలకు దాడులకు వ్యతిరేకంగా నిర్భయ అభయ లాంటి చట్టాలను తీసుకువచ్చారు కానీ దాడులు జరగకుండా ఆచరణాత్మకంగా అమలు చేయడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి నర్సయ్య సినిమా డైరెక్టర్ పరమేశ్వర్ హిర్వేల్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పృథ్వీ, పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు దీపిక లు మాట్లాడారు.. .పి డి ఎస్ యు నాయకులు చైతన్య, సురేష్, రామకృష్ణ, హరీష్, పండు, మౌనిక లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# తాగునీటి కోసం అల్లాడుతున్న రామచంద్రపురం..



**- మోటర్ లేక దర్శనమిస్తున్న బోర్ పాయింట్...**
**- ఎండ తీవ్రతతో భయాందోళనలో రామచంద్రపురం గ్రామస్తులు..**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో గత కొన్ని రోజులుగా తాగునీరు సక్రమంగా రాక నీరు అందక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, మా ఊరి తాగు నీటి గొస ఎవరికి పట్టదా త్రాగినీటి కోసం ప్రాణాలు పోగొట్టుకోవాలా గ్రామంలో త్రాగునీటి సరఫరాపై ఇంత నిర్లక్ష్యం ఎందుకు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు త్రాగునీరు సరఫరా అక్రమంగా లేకపోవడంలో తాగునీటి అంతరాయం ఏర్పడింది. గ్రామంలో ఎలాంటి నీటి సమస్య రాకుండా ఉండేందుకు పైపులైన్ ఏర్పాటుచేసి అప్పట్లో బోర్లు కూడా వేశారు కానీ ఆ పైప్ లైన్ కు ఏర్పాటు చేసే మోటారు కాలిపోవడంతో నేటికీ ఆ మోటర్ ను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో గ్రామంలో వందలాది కుటుంబాలు త్రాగునీటికి అల్లాడుతున్నాయి. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గ్రామంలో ఉన్న పైపులేన్ కు అనుసంధానంగా ఉన్న ప్రాంతంలో కాలిపోయిన మోటార్ స్థానంలో వెంటనే నూతన మోటర్ ను ఏర్పాటు చేసి గ్రామంలోని త్రాగునీటి కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ముస్లిం, మైనార్టీల ఓట్ల కోసమే వాయినాడ్ నుంచి రాహుల్‌గాంధీ పోటీ





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్** : ముస్లిం, మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్నాయన్న కారణంగానే రాహుల్ గాంధీ వాయినాడ్ నుంచి పోటీ చేస్తున్నారని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. బీజేపీ శ్రేణులతో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని టార్గెట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూపీలో బీజేపీ నేత, కేంద్రమంత్రి స్మృతీ ఇరానీకి భయపడే రాహల్ గాంధీ వాయనాడ్ కు పారిపోయారని ఆరోపించారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కూడా తన వెంట నాలుగు లక్షల ముస్లిం ఓట్లు ఉన్నాయని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూసింది తప్ప వారి అభ్యున్నతికి ఎలాంటి కృషి చేయలేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ పాలనలో నరేంద్రమోదీ సర్కారు మాత్రమే ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి పాటుపడిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో 12 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యతను సాధించబోతున్నారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరి హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిందని.. కానీ సార్వత్రిక ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పప్పులు ఉడకవని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ మల్లారెడ్డి పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్** : ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కస్తూరి నరేందర్ అన్నారు. ఆదివారం వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన 300 మంది నాయకులు కస్తూరి నరేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలన్నారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి, గండిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు మొద్దు ధర్మపురి ముదిరాజ్, శిశుపాల్ సింగ్, మక్త గణేష్ సింగ్ తారా సింగ్, కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్, మొద్దు సాయిరామ్ ముదిరాజ్, కొండె సాయి కుమార్ యాదవ్, మంగలారం శ్రీకాంత్, పార్మల మధు యాదవ్, భపన్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## డా. బాబు రత్నాకర్‌కి ఘన సన్మానం...



**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్)ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ వైద్యుల సంఘానికి మెడికల్ కళాశాలకి అసిస్టెన్స్ ప్రొఫెసర్ గా మరియు ప్రభుత్వ మాతా శిశు వైద్యశాల సూపరింటెండెంట్ గా సేవల%శీ%దిస్తూ డా" బుంగా బాబు రత్నాకర్ వారి సంఘానికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంగా పే బ్యాక్ టు సొసైటీ మరియు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది . ఈ సందర్భముగా పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు , కనకయ్య , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు గుంతేటి విరభద్రం , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ లు మాట్లాడుతూ... పూలె అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా నిరంతరం పేదలకు వైద్యం అందించుతూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందారని , అలాగే ఇప్పుడు అధ్యక్షునిగా ఎన్నికైన నేటి నుండి ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల వైద్యం మారుమూల గ్రామాల్లలోని పేదలకు అందేలా కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్ , కందుల విజయ్ , దాసరి శ్రీనివాస్ , కామా ప్రభాకర్ , కళాకారుడు పాగి వెంకన్న , జమ్మి జైపాల్ జి సాయిబాబు , బి మోహన్ రావు , జర్నలిస్ట్ పాగ యోన మిన్ను తదితరులు పాల్గొన్నారు .

## పదేళ్ల పాలనలో బిజెపి ఎన్ని హామీలు అమలు చేసిందో బండి సంజయ్ చెప్పాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్, భారీగా కాంగ్రెస్ లో చేరికలు**



**కోహెడ/సిద్దిపేట,ఏప్రిల్ 28 (అక్షరం న్యూస్):** ఆరు గ్యారంటీలు అమలు చేస్తే పోటీ నుంచి తప్పుకుంటానంటున్న బండి సంజయ్ పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేసిందో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో పలువురు బిఆర్ఎస్ తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు,యువజన నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్ పై నిప్పులు చెరిగారు. నాలుగు నెలల తమ పాలనలో ఆరు గ్యారంటీలలో చేయాల్సినవి అమలు చేశామని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేసినట్లు బండి సంజయ్ నిరూపిస్తే కరీంనగర్ లో తాము పోటీ నుంచి తప్పుకుంటామని సవాల్ విసిరారు. అవినీతి ఆరోపణల మీద పార్టీ అధ్యక్ష పదవి నుండి తీసేసిన బండి సంజయ్ ఎంపి గా కొనసాగడానికి వీల్లేదనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలన్నారు. తల్లిని నిందించి మాట్లాడిన క్రమంలో తను వెదవ అంటే ఆ మాటను వెయ్యేళ్లు ధనికుడిగా వర్ధిల్లు అని బండి సంజయ్ తనకు అనుకూలంగా అన్వయించుకొని మాట్లాడుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించేలా కార్యకర్తలందరూ కృషి చేయాలన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్గా సామ ఇంద్రపాల్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్ :** ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం సామ ఇంద్రపాల్‌రెడ్డిని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రచారం నిర్వహిస్తున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది : బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన, మైనార్టీల అభ్యున్నతికి కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎన్ ధనంజయ ఆధ్వర్యంలో ఆదివారం క్రైస్తవ ప్రార్థన మందిరాలలో ఆయన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఇన్చార్జి ఇంద్రపాల్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ మాట్లాడుతూ మే 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కామ్రేడ్లతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి భేటీ..





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం: సీ పీ ఐ, సీ పీ ఎం బలపర్చిన కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం నగరంలోని సీ పీ ఎం జిల్లా కార్యాలయానికి వెళ్ళారు. ఈ సందర్భంగా అక్కడి నాయకులందరినీ కలిసి కరచలనాలు చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కల్యాణం వె%శీ%కటేశ్వ రావు తదితరులతో కలిసి సమావేశమయ్యారు. రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. కమ్యూనిస్టుల సహకారం మరువలేనదని అన్నారు. తుమ్మల యుగే%శీ%ధర్, కాంగ్రెస్ నగర కార్యదర్శి మహ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపు ఖాయం

**- కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి ప్రమోద్ రెడ్డి, ఏ జయశంకర్ యాదవ్, శీలం శ్రీ రాములు, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి ఖండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు శ్రమించాలన్నారు. ఈ ఎన్నికల్లో మోదీ హవా ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అడిగే రాజు, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**కొడకండ్ల,ఏప్రిల్28(అక్షరం న్యూస్):** కొడకండ్ల మండలం సీఎం తండా గ్రామానికి చెందిన భూక్య సోమన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం రోజున మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బరువు మోస్తా.. మీ బాధ్యతలు చూస్తా..

**- కూరగాయల మార్కెట్లో బస్తా ఎత్తిన రఘురాం రెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్ఖమ్మం:** సీ పీ ఎం, సీ పీ ఐ బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి జనంతో మమేకమవుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం ఉదయం కూరగాయల మార్కెట్లో ఓట్లు అభ్యర్థిస్తూ.. హమాలీలతో కలిసి ఉల్లిగడ్డ ల బస్తాను భుజాలపై వేసుకొని మోశారు. అందరిలో ఒకడిలా ఉంటానని, ప్రజాసేవలో బాధ్యతలు సమర్థంగా నిర్వహిస్తానని అన్నారు.

## ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీని కోరుకుంటున్నారు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్ :** ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం కేంద్ర పథకాలను ఇంటింటికీ తీసుకు వెళ్తూ వివరించడం జరుగుతుందన్నారు. ప్రజలు కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని విశ్వ గురువుగా చూడాలని తెలంగాణలో ఎక్కువ సీట్లు బిజెపి గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేటీఆర్ సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరనున్న బీజేఎంసీ మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 28/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మాజీ మేయర్ మహేందర్ గౌడ్, సాగర్ గౌడ్, సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్ లు బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నారని బీజేఎంసీ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అంతారం నరేష్ తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు చేరిక కార్యక్రమం ఉండనుందని ఆయన వివరించారు.

## బీహార్ కూలీల వసతి గృహాలను తనిఖీ చేసిన పోలీస్ సిబ్బంది



**శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 26( అక్షరం న్యూస్):** శంకరపట్నం మండల కేంద్రంలో సిపి అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు కావేరి సీడ్స్ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న బీహార్ కూలీల వసతి గృహాలను హుజురాబాద్ సిఐ పులి వెంకట్,కేశవపట్నం ఎస్సై లక్ష్మారెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వలస కూలీలు రాకపోకలు సాగిస్తుండడంతో వసతిగృహాలపై తనిఖీలు నిర్వహించినట్లు సిఐ తెలిపారు.బీహార్ కూలీల ఆధార్ కార్డులు నమోదు చేసుకున్నారు. అనంతరం ఆముదాలపల్లి ఎక్స్ రోడ్ వద్ద పలు వాహనాలను తనిఖీలు చేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ బలగాలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నా ఖమ్మం జిల్లాలో ప్రజాసేవే లక్ష్యం..

**- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి**
**- గొల్లగూడెం ఈద్గా గ్రౌండ్‌లో వాకర్లతో ఆత్మీయ ముచ్చట..**
**- కూరగాయల మార్కెట్ లో ప్రచారం**



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం: నా సొంత ఊరు అయిన ఖమ్మం జిల్లాలో ప్రజా సేవ చేయడమే లక్ష్యమని, అందుకే ఎంపీ గా పోటీ చేశానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచారం చేపట్టారు. తొలుత 14వ డివిజన్ లోని గొల్లగూడెం ఈద్గా మైదానంలో వాకర్లతో కలిసి నడిచారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ముచ్చటించారు. స్థానికంగా కమతం రామకృష్ణ నివాసానికి వెళ్లి..తేనీరు స్వీకరించారు. వ్యాపారం ఎలా సాగుతోంది.. అంటూ రాపర్తి నగర్ లోని కూరగాయల మార్కెట్ సందర్శనలో వ్యాపారులను అడిగారు. దుకాణం.. దుకాణానికి తిరిగి హస్తం గుర్తుపై ఓటేసి .. భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంగణంలో మాజీ కార్పొరేటర్ తోట రామారావు షాప్ నకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తన స్వగ్రామం కూసుమంచి మండలం చేగొమ్మ అని, ఖమ్మంలో గృహం ఉందని అన్నారు. ఎంపీ గా జిల్లా ప్రజలకు నేరుగా ప్రజా సేవ చేసుకుంటానని తెలిపారు. అంతకుముందు పూలు జల్లుతూ.. కోలాటం నృత్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, రైట్ ఛాయిస్ అధినేత మెండెం కిరణ్, నాయకులు మియా భాయ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, మల్లేపల్లి సర్పంచ్ బండి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్, సాయికిరణ్, తోట ప్రసాద్, షరీఫ్, యోగా గురువు బోస్, వడ్డేబోయిన శ్రీనివాసరావు, తాళ్లూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..



**ఖమ్మం /తల్లాడ, ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం వీడీసీ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మారెళ్ల మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో సత్తుపల్లిలో జరిగే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి అన్నారుగూడెం గ్రామ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. అనంతరం సత్తుపల్లిలో జరిగే సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డి విజయం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బూతు లెవల్లో గ్రామం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ యం పి టీ సి జోసెఫ్ నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, మారెళ్ళ కోటేశ్వరరావు, మారెళ్ళ శ్రీహర్ష, ఇండ్ల రంగా,బొంతు వేణు, తోట శ్రీనివాసరావు , సుంకర వెంకట నరసింహారావు, గోవిందు మోహన్రావు, గోవిందు సారధి, సుదా వెంకటేశ్వర్లు, సుంకర ఉపేందర్ రావు, గోడ్ల కాటయ్య అలవాల దావీదు, గొడ్ల రాకేష్, సునీల్, బసవయ్య( జగన్ ), హనుమయ్య, లక్ష్మణ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం..

**- అప్పుడే కేంద్రంలో సుపరిపాలన సాధ్యం.**
**- ఖమ్మం ఎంపీ గా రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపిద్దాం..**
**- కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ సమావేశంలో మంత్రి పొంగులేటి..**



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** సత్తుపల్లి:ఈ సారి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని గె లిపించుకుందాం అని, అందుకోసం అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొ%శీ%గులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం సత్తుపల్లి లోని మాధురి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయ%శీ% రఘురాం రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. బీ జే పీ పాలనలో దేశ పరువు, ప్రతిష్టలను విదేశాలకు తాకట్టు పెట్టారని విమర్శించారు. ఎనిమిది వందల మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్ర విభజన హామీలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. మన మేనిఫెస్టో పై బీ జే పీ దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఏ నాడూ ప్రజలను, ఎమ్మెల్యే లను, కనీసం మంత్రులను కూడా పట్టించుకో లేదని తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పులు కుప్పగా మార్చారనీ.. ఇకపై ఆయన్ను జనం నమ్మ బోరని అన్నారు.

**అర్హులందరికీ పథకాలు..**

ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ జరుగుతుందని, పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, రేషన్ కార్డులు, పింఛన్లు ఇతర హామీలన్నీ ప్రభుత్వం చిత్తశుద్ధి తో అమలు చేస్తు%శీ%దని మంత్రి పొంగులేటి అన్నారు.

**రఘురాం రెడ్డిది సేవా కుటుంబం..**

దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కి రామ సహాయం రఘురాం రెడ్డి కుటుంబం సేవ చేస్తోందని అన్నారు. నా సొంతూరు నారాయణపురం సత్తుపల్లి పరిధిలోనే ఉందని, ఈ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మువ్వా విజయ బాబు, మద్దినేని స్వర్ణ కుమారి, సీపీఐ, సీపీఎం శ్రేణులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండి నా పాలనేంటో చూపిస్తా...

**- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి**



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 28 (అక్షరంన్యూస్):** అశ్వారావుపేట: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ..ప్రజా సేవ చేస్తా అని, జన సంక్షేమమే నా ధ్యేయమనేది ఆచరణలో చూపుతామని కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి దమ్మపేట, అశ్వారావుపేట ల్లో నిర్వహించిన కార్నర్ సమావేశాలకు ప్రజలు విశేషంగా తరలివచ్చారు. ప్రధాన కూడళ్లు జనమయం గా మారాయి. వీరిని ఉద్దేశించి రఘు రాం రెడ్డి ప్రసంగిస్తూ.. తనది కూసుమంచి మండలం చేగొమ్మ అని.. విపక్షాల వారు నాన్ లోకల్ అని అంటే ఊరుకునేది లేదని తెలిపారు. తనకు భారీ మెజార్టీని అందించి గెలిపించాలని చేతులెత్తి మొక్కుతూ విజ్ఞప్తి చేశారు.

**అశ్వారావుపేట ఎమ్మెల్యే ..**

జారే ఆదినారాయణ మాట్లాడుతూ..50 వేల మెజారిటీ తన నియోజక వర్గం నుంచి అందిస్తామని అన్నారు.ఇల్లెందు ఎమ్మెల్యే .. కోరం కనకయ్య మాట్లాడుతూ.. శ్రీనన్న, రఘురాం రెడ్డి కుటుంబాలపై అమిత అభిమానం తో.. తన నియోజక వర్గ పరిధి లేకున్నా ఇక్కడికి వచ్చి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. విద్యా, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్.. మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ.. బీ ఆర్ ఎస్ ను చిత్తు చిత్తు గా ఒడిద్దామని కోరారు. ఈ కార్యక్రమాల్లో..లి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, రైట్ చాయిస్ అధినేత మె%శీ%డెం కిరణ్, టీ డీ పీ, సీ పీఎం, సీ పీఐ నాయకులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికీ ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్, బీజేపీ

**-చొప్పదండి పట్టణం, మండలం లో ప్రచారం లో దూసుకుపోతున్న బీఆర్ఎస్, బీజేపీ పట్టణ, మండల నాయకులు**
**-ఇంటిటికీ ప్రచారం లో వెనుకబడ్డ కాంగ్రెస్ !**
**-అభ్యర్థి ఎంపిక ఆలస్యం కావటం తోనే ప్రచారం లో వెనుకంజ !**
**-ఇంకా మొదలు కాని కాంగ్రెస్ పార్టీ ప్రచారం!**
**-నామినేషన్ ప్రక్రియ ముగిసి మూడు రోజులు అయినా**
**-ఇంకా ప్రచారం మొదలు పెట్టని స్థానిక కాంగ్రెస్ నాయకులు!**
**-రాష్ట్ర ప్రభుత్వ పథకం లే గెలిపిస్థాయి అని అనుకుంటున్న స్థానిక నాయకత్వం?**





**చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 28( అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం,మండలం లో ఎంపీ ఎన్నికల్లో పార్టీల ప్రచారం లో బీఆర్ఎస్, బీజేపీ ఇంటింటి ప్రచారం లో దూసుకుపోతున్నాయి. ఇప్పటికే చొప్పదండి కి బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎంపీ గత వారం రోజుల కిందట చొప్పదండి పట్టణం లోని వాకర్స్ ని కలిసినారు. అదేవిధంగా ఆదివారం రోజున కేటీఆర్ మీటింగ్ లో కూడా పాల్గొని తనను గెలిపించాలని ప్రజలను కోరారు. అంతే కాకుండా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కి మద్దతుగా గత పది రోజుల నుండే మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ కూడా చొప్పదండి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చొప్పదండి పట్టణం తో పాటు మండలం లోని గ్రామాల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు ఇంటింటికి తిరుగుతూ తమ అభ్యర్థి గెలుపుకు ఎంతో కృషి చేటున్నారు. అలాగే బీజేపీ ఎంపీ అభ్యర్థి అయిన ప్రస్తుత కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఇప్పటికే గత నెల రోజుల్లో చొప్పదండి కి రెండు సార్లు వచ్చి బీజేపీ కార్యకర్తల మీటింగ్ నిర్వహించటమే కాకుండా,ప్రచారం నిర్వహించటమే కాకుండా చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా పాదయాత్ర చేసి అంబేద్కర్ చౌరస్తా లో మీటింగ్ కూడా నిర్వహించాడు. అంతే కాకుండా గత అయిదు రోజుల క్రితం కూడా చొప్పదండి పట్టణం లోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన బీజేపీ పార్టీ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు, ఇతరులను దాదావు 150 మంది వరకు పార్టీ లో చేర్చుకుని పార్టీ లో జోష్ నింపారు. అలాగే ప్రజలతో మీటింగ్ లో పాల్గొన్నారు. అదేవిదంగా చొప్పదండి పట్టణము లో పట్టణ అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి, ఇతర నాయకులు కూడా గత పది హేను రోజుల నుంచే ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తూ తమ నాయకుణ్ణి ఎంపీ గా గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మండలం లోని గ్రామాల్లో కూడా మండలం లోని బీజేపీ జిల్లా స్థాయి నాయకులు కూడా ఇంటింటికి తిరుగుతూ బీజేపీ కి ప్రచారం నిర్వహిస్తు తమ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. అయితే చొప్పదండి పట్టణం లో, మండలం లోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇంకా ప్రచారం నిర్వహించటంలో వెనుకంజ లో వుంది. ప్రచారం కాంగ్రెస్ పార్టీ వెనుకబడటానికి ముఖ్య కారణం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎంపిక నామినేషన్ చివరి తేదీ వరకు ఉత?ంట గా ఉండటం, చివరి రోజుకు ఒకరోజు ముందు అభ్యర్తిని ప్రజటించటం కూడా ఒక కారణం అని చర్చించుకుంటున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావ్ నామినేషన్ వేసిన తర్వాత మొదలుగా వేములవాడ నియోజకవర్గం లోని మేడిపల్లి మండలం నుంచి ప్రచారం నిర్వహించటం, శనివారం రోజున చొప్పదండి నియోజకవర్గం లోని కొడిమ్యాల, గంగాదర, బోయిన్ పెల్లి మండలాల్లో ప్రచారం నిర్వహించటం,ఆయా ప్రచారం లలో ఎంపీ అభ్యర్తి తో పాటు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కూడా ప్రచారం లో పాల్గొన్నారు. అయితే చొప్పదండి ఎమ్మెల్యే వివిధ మండలాల్లో ఎంపీ అభ్యర్థి తో ప్రచారం లో పాల్గొన్నప్పటికి స్థానిక నాయకులు చొప్పదండి పట్టణం, మండలం లో మాత్రం ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్టికి మద్దతుగా ఇంటింటి ప్రచారం మొదలు పెట్టలేదు. కేవలం పార్టీ ప్రచార వాహనాలు మాత్రం రోడ్లపై తిరుగుతున్నాయి, ప్రచారం చేస్తున్నాయి. ఎలాగూ తమది అధికార పార్టీ కాబట్టి ప్రభుత్వ పథకాలు ఇస్తున్నాము కాబట్టి, ప్రజలు తమకే ఓటు వేస్తారనే దీమా తో స్థానిక చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఉన్నట్టున్నారు అని ప్రజలు అనుకుంటున్నారు. బీఆర్ఎస్,బీజేపీ పార్టీ లు గత కొన్ని రోజుల క్రితమే ప్రచారం మొదలుపెట్టినప్పటికి, కాంగ్రెస్ పార్టీ మాత్రం నామినేషన్ ప్రక్రియ ముగిసి మూడు రోజులు అయినప్పటికి ఇంకా ప్రచారం మొదలు పట్టకపోవటం శోచనీయము.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609